మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల/నారాయణపేట



# సమగ్ర కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించండి



భూత్పూర్ మున్సిపాలిటీ తొమ్మిదోవార్డు బీసీ కాలనీలో పర్యటిస్తున్న జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి

- మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి
- భూత్పూర్ మున్సిపాలిటీ తొమ్మిదోవార్డులో సర్వేను పరిశీలించిన కలెక్టర్

**భూత్పూర్, నవంబరు1, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న సామాజిక కుటుంబ సమగ్ర సర్వేను పకడ్బంధీగా నిర్వహించాలని మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి అధికారులను ఆదేశించారు. పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకున్న భూత్పూర్ మున్సిపాలిటీ తొమ్మిదివార్డులో సామాజిక సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేను మున్సిపాలిటీ అధికారులు, మండల అధికారులు చేపట్టిన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ సర్వే నిర్వహిస్తున్న తొమ్మిది వార్డును శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. కుటుంబ సభ్యుల వివరాలను ఎలా సేకరిస్తున్నారు.. రికార్డులలో ఎలా పొందుపరుస్తున్నారన్నదీ.. -మిగతా4లో..

# బ్రహ్మోత్సవాలకు సీఎం రేవంత్‌రెడ్డిని ఆహ్వానించిన ఎమ్మెల్యేలు



సీఎం రేవంత్‌రెడ్డికి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక అందజేస్తున్న దృశ్యం

**చిన్నచింతకుంట, నవంబరు 01 ప్రభాతవార్త:** పల్లె ప్రజల ఇలవేల్పు, పేదల తిరుపతిగా పేరుగాంచిన శ్రీకురుమూర్తిస్వామి వవారి బ్రహ్మోత్సవాలు ఈ నెల 2 నుండి ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, దేవస్థాన ఛైర్మన్ గౌని గోవర్ధన్‌రెడ్డి, ఈఓ మదనేశ్వర్‌రెడ్డి, అర్చకుల బృందం, ఆలయ అధికారులు సీఎం రేవంత్‌రెడ్డి నివాసంలో ఆయనను కలసి స్వామివారి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డిని శాలువాతో సత్కరించారు. శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలకు తప్పకుండా హాజరవుతానని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపినట్లు ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి తెలిపారు. ఈ నెల 16వ తేదీలోపు బ్రహ్మోత్సవాలకు సీఎం రేవంత్‌రెడ్డి హాజరయ్యే అవకాశం ఉన్నట్లు తెలిసింది.

## సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

- జడ్చర్లలో సమగ్ర సర్వేను పరిశీలించిన అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్



సర్వే సిబ్బందితో వివరాలు తెలుసుకుంటున్న అదనపు కలెక్టర్

**జడ్చర్ల, నవంబరు 01 ప్రభాతవార్త:** తప్పిదాలకు తావు లేకుండా పక్కాగా కుటుంబ సర్వే నిర్వహించాలని అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి కుటుంబానికి సంబంధించిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల వివరాల సేకరణకై ప్రభుత్వం ఈనెల 6వ తేదీ నుండి ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలో ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. సర్వే బృందాలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయి సందర్శన జరిపి ఈ ప్రక్రియను నిర్వహిస్తున్న తీరును పరిశీలించారు. ఇళ్లసర్వేకు సంబంధించిన స్టిక్కర్లనుఅతికిస్తూ, వాటిపై నమోదు చేస్తున్న వివరాలను పరిశీలించి అధికారులకు కీలక సూచనలు చేశారు. పక్కా పరిశీలనతో హౌస్ లిస్టింగ్ చేయాలని, ఎలాంటి గందరగోళానికితావు లేకుండాజాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జడ్చర్లమున్సిపాలిటీ కార్యాలయాన్ని జడ్పీసీఈఓ వెంకటరెడ్డి సందర్శించారు. సర్వే వివరాలు అడిగి తెలుసుకున్నారు. సర్వే పత్రాలను సిబ్బందికి వారు అందజేశారు. కార్యక్రమంలో సర్వే పత్రాలను అందజేస్తున్న జడ్పీ సీఈఓ వెంకట్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డి, తహసిల్దార్ పాల్గొన్నారు.

## ఎనుమరేషన్ బ్లాక్‌లో ఇళ్ల జాబితా తయారీ పకడ్బందీగా చేపట్టాలి

- నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**నారాయణపేట టౌన్, నవంబరు 01 ప్రభాతవార్త :** ఎనుమరేషన్ బ్లాక్‌లో ఇళ్ల జాబితా తయారీ పకడ్బందీగా చేపట్టాలని, ప్రతి ఇంటికి వెళ్లి స్టిక్కరింగ్ వేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం నారాయణపేట జిల్లాలోని కోస్గి మండలం నాచారం గ్రామంలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల సర్వేలో భాగంగా హౌస్ లిస్టింగ్ ద్వారా ప్రతి ఇంటికి వెళ్లి స్టిక్కరింగ్ చేస్తున్న తీరును జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 6వ తేదీ నుంచి సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే చేపట్టనుందనిఅందులో భాగంగా జిల్లాలోని ప్రతి ఎనుమరేషన్ బ్లాక్‌లో ఒక్క ఇల్లు కూడా వదిలివేయకుండా ఇళ్ల జాబితా తయారీ పకడ్బందీగా చేపట్టాలని ప్రతి ఇంటికి వెళ్లి స్లిక్కరింగ్ వేయాలని అధికారులను సూచించారు. హౌస్ లిస్టింగ్ చేసే సమయంలో ఇంటి యజమాని పేరు, ఫోన్ నంబర్ నమోదు చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో కోస్గి ఎంపిడిఓ శ్రీధర్, అంగన్‌వాడి టీచర్లు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

## వైభవంగా స్వామివారి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

- శ్రీకురుమన్న కొండకు తరలివచ్చిన భక్తజనం



యాగశాలలో పూజలు నిర్వహిస్తున్న వేద పండితులు



స్వామివారిని దర్శించుకుంటున్న భక్తులు

**చిన్నచింతకుంట, నవంబరు 01 ప్రభాతవార్త :** పేదల తిరుపతిగా పేరుగాంచిన శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. యాగశాల, మంటపలంకరణ, పుణ్యాహవచనము, వాస్తుపూజ, అగ్ని ప్రతిష్ట పూజలతో పాటు ఆవాహిత దేవత పూజలు, హోమములు, అంకురార్పణ, ధ్వజదివాసము తదితర పూజా కార్యక్రమాలో బ్రహ్మోత్సవాలకు వేద మంత్రాలతో అర్చకులు అంకురార్పణ చేశారు. శుక్రవారం కార్తీకమాస అమావాస్య కావడంతో జిల్లా నలుమూలల నుంచే కాకుండా గ్రామీణ ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. కొండ దిగువ నుంచి స్వామివారి సన్నిధి వరకు క్యూలైన్లో బారులు తీరి దేవదేవుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొండ దిగువన కొత్త మట్టి కుండలో స్వామివారికి పచ్చిపులుసు, పరమాన్నంతో నైవేద్యం సమర్పించి దాసంగాలతో భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు.

**నేడు స్వామివారి కళ్యాణ మహోత్సవం:** శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కురుమతి స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభంగా జరగనుంది. రాత్రికి శ్రీదేవి భూదేవి సమేత దేవదేవుడు మయూర వాహనంపై మాడ వీధులలో ఊరేగనున్నారు.

## ఆభరణాల తరలింపుకు పటిష్ఠ భద్రత

**ఆత్మకూరు నవంబరు 01 ప్రభాతవార్త :** తెలంగాణ ప్రజల ఆరాధ్య దైవమైన కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆత్మకూరులోని ఎస్బిఐ కార్యాలయం నుండి తరలించనున్న కురుమూర్తి స్వామి వారి ఆభరణాల తరలింపుకు పటిష్ఠ భద్రత చర్యలు చేపట్టినట్లుగా వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ వెల్లడించారు. శుక్రవారం సాయంత్రం ఆత్మకూరులోని పోలీస్ స్టేషన్‌కు ఆకస్మికంగా తనిఖీ నిర్వహించిన అనంతరం ఈ నెల 6న ఆత్మకూరులోని ఎస్బిఐ కార్యాలయం నుండి తరలించిన కురుమూర్తి స్వామి ఆభరణాల కోసం భద్రత కల్పించేందుకు ప్రత్యేక బలగాలను ఏర్పాట్లు చేసినట్లుగా విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో పలు ఫైళ్లను తనిఖీ నిర్వహించి ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. స్వామి వారి ఆభరణాల తరలింపు కోసం ముందస్తుగానే పట్టణంలోని ప్రధాన వీధులలో 144 సెక్షన్ తో పాటుగా ప్రతిష్ట భద్రత చేపట్టేందుకు ఎప్పటికప్పుడు సమీక్షింకోవాలని ఆత్మకూర్ సిఐ శివకుమార్ ఎస్సై నరేందర్ లను ఎస్పీ ఆదేశించారు ఈ కార్యక్రమంలో అమరచింత మదనాపూర్ మండలాల ఎస్సైలు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ సర్వేకు ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉండాలి

- గద్వాల జిల్లా కలెక్టర్ బి.ఎం సంతోష్





గద్వాల మున్సిపాలిటీ పరిధిలోని 20,37వ వార్డులో పరిశీలిస్తున్న కలెక్టర్ సంతోష్, అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ

**గద్వాల, నవంబర్ 1 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనున్న కుటుంబాల సామాజిక, ఆర్థిక. విద్యా స్థితిగతుల సర్వేను సమర్ధవంతంగా నిర్వహించేందుకు అధికారులు పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ బి.ఎం సంతోష్ అన్నారు. శుక్రవారం గద్వాల మున్సిపాలిటలోని 37వ వార్డు, 20 వార్డు నందు ఈ నెల 6 నుండి చేపటనున్న ఇంటింటి సర్వే నిర్వహణ సన్నద్ధతను జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సర్వే ప్రారంభానికి ముందు నవంబర్ 1 నుండి 3వ తేదీలలో ఎన్యూమరేటర్లు ఇంటింటికి తిరుగుతూ వివరాలు సేకరించి, ప్రతి ఇంటికి స్టక్కర్స్ అంటించాలని అధికారులకు ఆదేశించార. 2011 భారత జనాభా గణన మ్యాప్‌ను పరిశీలించి, సర్వేను ఈ మ్యాప్‌ను ప్రాథమిక ఆధారంగా ఉపయోగించాలని ఆదేశించారు. ప్రతి వార్డుకు స్పష్టమైన భౌతిక సరిహద్దులు తప్పనిసరిగా ఉండాలన్నారు. ప్రతి వార్డురు వార్డు నంబర్ ప్రకారం సర్వే బ్లాకులు విధిగా ఉండాలన్నారు. ప్రతి బ్లాక్‌కు ఒక్కొక్క ఎన్యూమరేటర్ ప్రతి వార్డుకు ఒక నోడల్ అధికారి ఉంటారని, ఆ అధికారి ఎన్యూమరేటర్ల అందరిని పర్యవేక్షిస్తూ, సమన్వయం చేస్తూ సర్వే సక్రమంగా జరిగేలా చూడాలన్నారు, ఒక ఇంటికి ఒకటి లేదా అంతకంటే ఎక్కువ అంతస్తులు ఉంటే, ఆ ఇంటిని స్పష్టంగా మ్యాప్‌లో గుర్తించాలన్నారు. అలాగే ఇల్లు లేకపోతే లేదా కూలిపోయి ఉంటే, ఆ ఇంటి స్థానంలో ఎర్ర గుర్తుతో మ్యాప్‌లో మార్క్ చేయాలని సూచించారు. మున్సిపాలిటీలో జరిగే సర్వేలో అన్ని వాణిజ్య స్థలాలు, దుకాణాలు, వ్యాపార కేంద్రాలను మ్యాప్ లో చేర్చాలన్నారు. ప్రతి ఇంటికి సర్వే ఖచ్చితంగా జరిగేలా పర్యవేక్షణ చేయాలని మున్సిపల్ కమిషనర్ కు ఆదేశించారు. ఇంటింటి సర్వే నవంబర్ 6 నుండి 18వ తేదీ వరకు చెపట్టడం జరగాలని కలెక్టర్ ఆదేశించారు, సర్వే పూర్తయ్యాక నవంబర్ 19 నుండి 27వ తేదీ వరకు డేటా ఎంట్రీ పనులను ఎలాంటి తప్పులు లేకుండా చూడాలన్నారు, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను విజయవంతంగా చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ, మున్సిపల్ కమిషనర్ దశరథ్, తహసీల్దార్ మల్లికార్జున్, ఎన్యూమరేటర్లు పాల్గొన్నారు.

## కుటుంబ సర్వేను పకడ్బందీగా చేయాలి

- వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

**వనపర్తి నవంబరు 01 ప్రభాతవార్త :** సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా ఎన్యూమరేటర్ బ్లాకులను ఏర్పాటు చేసుకొని కుటుంబ జాబితాను పకడ్బందీగా సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లాలోని తహశీల్దార్లు, మండల అభివృద్ధి అధికారులు, గణాంక అధికారులతో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై వెబ్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వివరిస్తూ నవంబర్ 6 నుండి ప్రారంభమయ్యే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ముందస్తు ప్రణాళికలు పకడ్బందీగా సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. 2011 జనాభా లెక్కల సమయంలో రూపొందించిన ఎన్యూమరేటర్ బ్లాక్‌ల ఆధారంగా ప్రస్తుతం పెరిగిన కుటుంబాలతో కొత్త ఎన్యూమరేటర్ బ్లాక్‌లను సిద్ధం చేసుకొని అందుకు అనుగుణంగా ఒక నిర్దిష్ట మ్యాప్ తయారు చేసుకోవాలని సూచించారు. శుక్రవారం మధ్యాహ్నం వరకు ఎన్యూమరేటర్ బ్లాక్ లు సిద్ధం చేసుకొని అందులో ఉన్న కుటుంబాల జాబితా తయారు చేసుకోవాలని సూచించారు. నవంబర్ 4 లోపు కుటుంబాల జాబితా సిద్ధం చేసుకోవాలని సూచించారు. ప్రతి కొత్త ఎన్యూమరేటర్ బ్లాక్ కు ఒక ఎన్యూమరేటర్ ను ఎంపిక చేసి జాబితా పంపాలని ఆదేశించారు. సర్వేకు అవసరమైన అన్ని మెటీరియల్ క్షేత్రస్థాయికి పంపించడం జరిగిందన్నారు. నేటి నుండి కుటుంబాల జాబితా రూపొందించాలని సూచించారు. సూపర్వైజర్లు క్షేత్రస్థాయిలో పర్యటించి ఎన్యూమరేటర్ల పనితీరును పర్యవేక్షిస్తూ అవసరమైన సలహాలు సూచనలు ఇవ్వాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, సిపిఓ భూపాల్ రెడ్డి మండల ప్రత్యేక అధికారులు, ఎమ్మార్వోలుఎంపీడీఓలు, గణాంక అధికారులు పాల్గొన్నారు.

## అక్రమ కేసులు పెట్టిన భయపడవద్దు

### శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి



సమావేశంలో మాట్లాడుతున్న మధుసూధనాచారి

**మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబరు01 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి, మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. అంధుల, వికలాంగుల కాలనీ కూలగొడితే బాధితులకు శ్రీనివాస్‌గౌడ్ కుటుంబం అండగా నిలిచారని పేర్కొన్నారు. శ్రీనివాస్‌గౌడ్‌ని రాజకీయంగా ఎదుర్కొనలేక కుట్రలు చేస్తున్నారని, వారి కుటుంబ ప్రతిష్ట దెబ్బ తీసేందుకు ప్రయత్నిస్తున్నారని, మీ ఆటలు ఇక సాగవని ఫైరయ్యారు. మహబూబ్‌నగర్‌తో శ్రీనివాస్‌గౌడ్ కుటుంబానికి కాదు పార్టీ నాయకులు, కార్యకర్తలకు పార్టీ ఉండదన్నారు. సోషల్ మీడియా ప్రతినిధి వర్ధభాస్కర్‌ని పోలీస్ కొట్టడం సరికాదని, ప్రజా పాలనలో ఇలాంటి ఘటనలు ఎక్కువ జరుగుతున్నాయన్నారు. ప్రభుత్వం బాధ్యతారహితంగా భయంతో వ్యవహరిస్తుదని, కాబట్టే తప్పుడు కేసులు నమోదు చేస్తున్నారని ఆరోపించారు. హైదరాబాద్‌కు సమాంతరంగా మహబూబ్‌నగర్ అన్ని రంగాల్లో మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అభివృద్ధి చేశారని తెలంగాణ తేవడంతో పాటు రాష్ట్ర అభివృద్ధికి కెసిఆర్ ఆధ్వర్యంలో పని చేస్తామన్నారు. మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ఎన్ని అక్రమ కేసులు పెట్టిన భయపడవద్దు రాబోయేది భారత రాష్ట్ర సమితి ప్రభుత్వమే అని ధీమా వ్యక్తం చేశారు. హన్వాడ మండల కేంద్రంలో కేసులు పెట్టేందుకు జాబితాలు సిద్ధం చేసినట్లు తెలిసిందని, వర్ధ భాస్కర్ ఇంటికి పోతే అతనిని పోలీస్ వాళ్ళు కొట్టారని బాధపడితే అడుగుదామని పోతే సిఐలేరంటే కింద కూర్చునడానికి కేసు నమోదు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. హామీల అమలు కోసం ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకువస్తామని, కేసులు పెడితే బెదురుకుంటామని కేసులు పెడితే బెదురుకుంటారు అనుకుంటున్నారు. తెలంగాణ ఉద్యమంలో ఇంతకూ మించి చేసిన భయపడలేదు. ఇక్కడి నుంచే తప్పుడు కేసుల నమోదుపై పోరాటం మొదలు పెడతామన్నారు. సమావేశంలో కార్పోరేషన్ మాజీ ఛైర్మన్ పల్లె రవి, మున్సిపల్ మాజీ ఛైర్మన్ నర్సింహులు, గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ రాజేశ్వర్‌గౌడ్, సీనియర్‌నాయకులుశివరాజ్, మల్లు నర్సింహారెడ్డి, ఆంజనేయులు, దేవేందర్‌రెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, జంబులయ్య, రాఘవేందర్, నవకాంత్, అహ్మదుద్దిన్, ఇమ్రాన్, పాల సతీష్, సుధాకర్ పాల్గొన్నారు.

## ఇందిరమ్మ హయాంలోనే పేదరిక నిర్మూలన

### రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్



ఇందిరాగాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

**మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబరు 01 ప్రభాతవార్త:** పేదరిక నిర్మూలన కోసం మాజీప్రధాని ఇందిరాగాంధీ ఎంతో కృషి చేశారని రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ ఛైర్మన్, టిపిసిసి ఉపాధ్యక్షులు ఒబేదుల్లా కొత్వాల్ అన్నారు. గురువారం ఇందిరాగాంధీ వర్ధంతిని పురస్కరించుకుని మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని క్లాక్‌టవర్ వద్ద ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ కార్యాలయంలో ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేశారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ ఇందిరాగాంధీ ప్రధానిగా తన హయాంలో రాజభరణాలు రద్దు చేశారని, బ్యాంకులను జాతీయం చేసి ప్రజాసంక్షేమం కోసం విప్లవాత్మకమైన మార్పు తీసుకొచ్చారని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ ఆనంద్‌కుమార్‌గౌడ్, ముడా ఛైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, మార్కెట్ ఛైర్మన్ బెక్కరి అనిత, వైస్ ఛైర్మన్ విజయ్‌కుమార్, సీనియర్ నాయకులు చంద్రకుమార్‌గౌడ్, ఎన్పీ వెంకటేశ్, డిసిసి మీడియా సెల్ కన్వీనర్ పిజె బెనహర్, నాయకులు సిరాజ్‌ఖాద్రి, రాములు యాదవ్, అజ్మత్ అలీ, గంజి ఆంజనేయులు, నాగరాజు, ఖాజాపాషా, తిరుమల వెంకటేష్ పాల్గొన్నారు.

## భావితరాలకు మార్గదర్శకులు సీనియర్ వయోవృద్ధులు



సీనియర్ సిటిజన్స్‌ను సన్మానిస్తున్న దృశ్యం

**నారాయణపేట టౌన్, నవంబరు 01 ప్రభాతవార్త :** సీనియర్ సిటిజన్స్ భావితరాలకు మార్గదర్శకులు అని సమాజంలో తల్లిదండ్రులతో పాటు పెద్దలకు ప్రేమను పంచి గౌరవించాలని డా. సాయి బాబా, సింగిల్ విండో డైరెక్టర్ మల్లేష్ అన్నారు. వయో వృద్ధుల దినోత్సం సందర్భంగా గురువారం విద్యావంతుల ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ వెంకట్రాములు ఆధ్వర్యంలో బాలకేంద్రంలో రిటైర్డ్ ఎంఈఓ వెంకట్‌రెడ్డి, ఆత్మరాం, ఎడికే రిటైర్డ్ ఏఈ, కొనంగేరి నారాయణ, కవి రామ్మోహన్‌రావు, బన్సీలాల్, అంబాజీరావ్, మాజీ కౌన్సిలర్ చిన్నయ్య, బుగ్గప్ప, వెంకట్రాములు, 10 మంది సీనియర్ సిటిజన్స్‌ను పూలమాల శాలువా, జ్ఞాపికతో సత్కరించి -మిగతా4లో..

## మీటింగులు, ధర్నాలు నిషేధం

- డిసెంబర్ 1 వరకు పోలీస్ యాక్ట్ అమలు
- మహబూబ్‌నగర్ ఎస్పీ జానకి వెల్లడి



ఎస్పీ జానకి ధరావత్

**మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబరు 01 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లాలో శాంతి భద్రతల దృష్ట్యా, ప్రశాంతతను పెంపొందించేందుకు నవంబరు 2 నుండి డిసెంబర్ 1 వరకు జిల్లా అంతటా 30 పోలీస్ యాక్ట్ 1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ డి.జానకి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ 30 పోలీస్ యాక్ట్ 1861 అమలులో ఉన్నందున జిల్లాలో సబ్ డివిజనల్ పోలీస్ అధికారి లేదాపోలీస్ ఉన్నత అధికారుల నుంచి అనుమతి లేకుండా ఎటువంటి పబ్లిక్ మీటింగ్‌లు, ఊరేగింపులు, ధర్నాలు జరుపరాదు. నిషేధిత ఆయుధాలు అయిన కత్తులు, చాకులు, కర్రలు, జెండాకర్రలు, దుడ్డుకర్రలు, తుపాకు లు, పేలుడు పదార్థాలు, నేరానికి పురిగొల్పే ఎటువంటి ఆయు ధాలు వాడరాదు, ప్రజలకు ఇబ్బంది, చిరాకు కలిగించేందుకు దారితీసే పబ్లిక్ మీటింగ్‌లను, జనసమూహం ప్రోగు అవుట వంటివి నిషేధం. రాళ్ళను జమ చేయుట, ధరించి సంచరిం చుట వంటివి నిషేధం. లౌడ్ స్పీకర్‌లు, డిజెలు వంటివి కూడా ఈ సమ యంలో నిషేధము. నియమాలు ఎవరైనా ఉల్లంఘించిన 30 పోలీస్ యాక్ట్ 1861 కిందశిక్షార్హులు అగుదురని ఎస్పీ పేర్కొన్నారు.

## షీ టీమ్స్‌తో భద్రత, భరోసా : ఎస్పీ

**మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబరు 01 ప్రభాతవార్త :** అక్టోబర్ నెలలో జిల్లాలో షీ టీమ్ సిబ్బంది మహిళలను, విద్యార్థినులను వేధిస్తున్న పోకిరీలను అదుపులోకి తీసుకుని వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించినట్లు మహబూబ్‌నగర్ ఎస్పీ జానకి ధరావత్ తెలిపారు. అక్టోబర్ 15న అవగాహన సదస్సులో నిర్వహించినట్లు ఎస్పీ తెలిపారు. గతనెల 4 ఫిర్యాదులు అందగా ఇద్దరికి కౌన్సిలింగ్ జరిపామని, రెండు ఎఫ్ఐఆర్ నమోదు చేశామన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా పరిధిలోని మొత్తం 46 హాట్‌స్పాట్లను సందర్శించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న షీటీమ్స్ బృందాలు ప్రభుత్వ కళాశాలలో ప్రభుత్వ పాఠశాలల్లో, తెలంగాణ మోడల్‌స్కూళ్లలో, రెసిడెన్షియల్ స్కూల్‌లలో కెజిబి విస్కూళ్లలో విద్యార్థినీ, విద్యార్థులకు ర్యాగింగ్/ ఈవిటీజింగ్/ పోక్సో/ షీటీమ్స్/ యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్‌లపై నిత్యం అవగాహన కల్పిస్తున్నారన్నారు. మహిళలు, బాలికల రక్షణ గురించి తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేకంగా షీ టీమ్స్ ఏర్పాటు చేయడంజరిగింది. మహిళలు, బాల బాలికలు, విద్యార్థినీ విద్యార్థులకు రక్షణగా నిలుస్తూ సేవలు అందించడం జరుగుతుంది. తెలంగాణ రాష్ట్రంలో షీ టీమ్స్ ప్రత్యేక గుర్తింపు పొందిందని తెలిపారు. మహిళలు, బాలికలు విద్యార్థినీలు షీటీమ్స్ సేవలు వినియోగించుకోవాలని ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలందిస్తామని తెలిపారు.

## డెంగ్యూతో బాలుడు మృతి



మర్రిపల్లిలో డెంగ్యూ వ్యాధితో మృతి చెందిన బాలుడు శశివర్ధన్ (ఫైల్)

**ఉప్పునుంతల, నవంబరు 01 ప్రభాతవార్త:** మండలంలోని మర్రిపల్లి గ్రామానికి చెందిన శశివర్ధన్ (5) అనే బాలుడు డెంగ్యూ వ్యాధితో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రెడ్డమోని మల్లేష్ యాదవ్, హైమావతికి కూతురు, కుమారుడు ఉన్నారు. కుమారుడికి గత వారం రోజులక్రితం వైరల్ ఫీవర్ రావడంతో ఆసుపత్రికి తీసుకెళ్లినట్లు వారు వివరించారు. ఆసుపత్రిలో ప్రథమ చికిత్స నిర్వహించారు. అనంతరం డెంగ్యూవ్యాధి సోకిందని హైద్రాబాద్‌కు తీసుకెళ్లాలని అచ్చంపేట పట్టణంలో నడుస్తున్న ఓ ప్రైవేట్ ఆసుపత్రి వైద్యులు సూచించడంతో హైదరాబాద్‌కు తీసుకెళ్లగా అప్పటికే పరిస్థితి విషమించడంతో వైద్యసేవలు అందించే లోపే గురువారం రాత్రి చనిపోయినట్లు కుటుంబ సభ్యులు రోదిస్తూ వివరించారు. అచ్చంపేట పట్టణంలో నడుస్తున్న ప్రైవేట్ ఆసుపత్రి వైద్యులు సరైన వైద్య సేవలు అందించకపోవడమే తమ కుమారుడు చనిపోయాడని కుటుంబ సభ్యులు రోదిస్తూ ఆరోపించారు. తల్లిదండ్రులకు ఒకే ఒక కుమారుడు ఉండడంతో కుటుంబ సభ్యులతో పాటు గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ప్రభుత్వం స్పందించి అచ్చంపేట పట్టణంలో నడుస్తున్న ప్రైవేట్ ఆసుపత్రి వైద్యుల పట్ల యాజమాన్యం పట్ల చర్యలు తీసుకుంటూ తమకు న్యాయం చేయాలని గ్రామస్తులు, కుటుంబ సభ్యులు డిమాండ్ చేశారు.

## మహాసభలను జయప్రదం చేయండి



కరపత్రం విడుదల చేస్తున్న సిపిఎం పార్టీ నాయకులు

**కృష్ణ, నవంబరు 01 ప్రభాతవార్త:** మండల పరిధిలోని గుడెబల్లూరు గ్రామంలో నారాయణపేట జిల్లా రెండవ మహాసభలు పట్టణంలో నవంబరు 3,4 తేదీలలో జరిగే మహా సభలు జయప్రదంచేయాలని కరప త్రం రిలీజ్ చేసిన సిపిఎం పార్టీ నాయకులు కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మూడవ తేదీన పట్టణ కేంద్రంలో ర్యాలీ,బహిరంగ సభ మార్కెట్ యార్డు గంజ్‌లో ఉంటుంది. ఈ ర్యాలీ బహిరంగ సభలో సిపిఎంపార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి.సాగర్, జాన్‌వెస్లీ, భూపాల్ హాజరవుతు న్నారన్నారు. ఈ బహిరంగ సభకు రైతులు, కూలీలు, కార్మికులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్య క్రమంలో సిపిఎం పార్టీ కార్యదర్శి బొల్లబోడి దేవప్ప, గడ్డమీది నర్సప్ప, బాడల్ మారెప్ప, చిట్యాల వెంకటేష్, బాలరెడ్డి, భీమప్ప, బాడల్, తిమ్మప్ప, కొత్తపల్లి నరసింహ, మహాదేవ్ పాల్గొన్నారు.

## జిల్లా గ్రంథాలయ చైర్మన్‌ను సన్మానించిన ఉపాధ్యాయులు



గ్రంథాలయ చైర్మన్‌ను సన్మానిస్తున్న దృశ్యం

**ఉప్పునుంతల్ల నవంబరు 01 ప్రభాత వార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా గ్రంథాల య చైర్మన్,సీనియర్ న్యాయవాది గంగాపూర్ రాజేందర్‌ను రాష్ట్రోపాధ్యా య సంఘం (ఎస్‌టియు టిఎస్) ప్రధాన కార్యదర్శి కొత్త శ్రీధర్‌రావు, రాష్ట్ర ఉపాధ్యాయులు పోకల సతీష్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లా డుతూ విద్యా రంగంపై మంచి అవాహన కలిగి ఉన్న సీనియర్ న్యాయవాది గంగాపూర్ రాజేందర్‌కు జిల్లా గ్రంథాలయ చైర్మన్ పదవి దక్కడం అభినం దనీయమని పలువురు కొనియాడారు. ప్రతి డివిజన్ కేంద్రంలో నిరుద్యోగుల స్టడీ కోసం గ్రంథాల యానికి అనుబంధంగా రీడింగ్ హాల్‌ను ఏర్పాటు చేస్తే పోటీ పరీక్షలలో విద్యార్థులకు ఎంతో మేలని, వివిధ స్టడీ సర్కిల్స్ మెటీరియల్ అందుబాటులో వచ్చేటట్లు కృషి చేయాలని జిల్లా చైర్మన్ ను ఉపాధ్యాయులు ఈ సందర్భంగా కోరారు. అదేవిధంగా గ్రంథాలయ చైర్మన్ పదవి రావడానికి విచ్చేసిన అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. 77 సంవత్సరాల చరిత్ర కలిగిన ఎస్‌టియు అధికార పత్రిక రత్నాలు పుస్తకాన్ని జ్ఞాపికను జిల్లా చైర్మన్ కు అందజేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో అచ్చంపేట ఎస్‌టియు మండల అధ్యక్ష, కార్యదర్శులు ఒగ్గు సుదర్శన్, నారాయణగౌడ్, జిల్లా కౌన్సిలర్ నందకుమార్, కిశోర్ యాదవ్, వీరోజు, రాజు పాల్గొన్నారు.

## దివ్యాంగుల కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం




దివ్యాంగుల కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

**ఉప్పునుంతల్ల నవంబరు 01 ప్రభాత వార్త :** క్లాస్మెట్ క్లబ్ ఆధ్వర్యంలో దివ్యాంగుల జంటకు ఆర్థిక సాయం అందజేశారు. క్లాస్మెట్ క్లబ్ ఆధ్వ ర్యంలో దివ్యాంగుల జంటకు ఆర్థిక సాయం క్లాస్మెట్ క్లబ్ డివిజన్ అధ్య క్షులు పెద్ది మురళి జన్మదినం సంద ర్భంగా వినుకొండ గ్రామానికి చెందిన దివ్యాంగు లైన రంగయ్య, ఆయన సతీమణి లక్ష్మిలను చేరదీసి వారికి ఆర్థికసాయం అందజేసి అల్పాహారం అందించారు. దివ్యాంగుల కుటుంబానికి ఓ కూతురు, కుమారుడు ఉన్నారని, నిరుపేద కుటుంబం కావడంతో సంచారం చేస్తూ పాటలు పాడుతూ కాలం గడుపుతున్నారు. నంద్యాల జిల్లా శ్రీశైలం శ్రీశ్రీ మల్లికార్జునస్వామి దర్శనానంతరం అచ్చంపేటకు వారు తిరుగు ప్రయాణంలో వచ్చారు. రాత్రివేళ ఎక్కడికి వెళ్లలేని పరిస్థితిలో అచ్చంపేట ఆర్టీసి బస్టాండ్ ప్రాంగణంలో ఉండడం గమనించి క్లాస్మెంట్ క్లబ్ సభ్యులు వారికి అల్పాహారంఅందించి వారికి ఆర్థిక సాయం అందించారు. ఆర్థిక సాయం అందించిన వారిలో క్లాస్మెట్ క్లబ్ డివవిజన్ అధ్యక్షులు పెద్ది మురళి, ప్రధాన కార్యదర్శి ఒరుగంటటి సాయిప్రసాద్, కోశాధికారి కొట్ల రమేష్, రాష్ట్ర బాధ్యులు బంధం పరమేశ్వర ప్రసాద్, జిల్లా ప్రతినిధి గోపాల్ నాయక్, వాసవవి క్లబ్ జోన్ చైర్మన్ పోలా సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

## యువకులకు ఆదర్శం మురహర్‌దొడ్డి బాబు



బాబును సన్మానిస్తున్న దృశ్యం

**కృష్ణ నవంబరు 01 ప్రభాతవార్త:** మురహర్‌దొడ్డి గ్రామానికి వెళ్లేందుకు రోడ్డు సౌకర్యం మెరుగు పర్చడంతో పాటు, గ్రామంలోని రైతుల పొలాలకు వెళ్లే రోడ్డుకు కూడ మరమ్మతులు చేయించి, అందరికి ఆదర్శం అయ్యాడు ఆ గ్రామానికి చెందిన బాబు బై రోడ్డు నుండి మురహర్‌దొడ్డికి వెళ్లే రోడ్డు గత కొంత కాలంగా పూర్తిగా గుంతలమయం కావడంతో రూ. లక్షలు వెచ్చించి బాగు చేశాడు. అలాగే పొలాలకు వెళ్లే 4 రోడ్లకు రూ. 4 లక్షలు ఖర్చు పెట్టాడు. నిజంగా ఈ కాలంలో కూడా గ్రామ అభివృద్ధి కొరకు తనసొంత డబ్బులు ఖర్చు పెట్టడం ఆనందంగా ఉంది. ఈ యువకుడు ఏ పార్టీకి చెందిన వాడు కాదు. ఒక మామూలు రైతు ఇలా గ్రామానికి అవసరమయ్యే ప్రతీది చేస్తు న్నాడు. ఈ యువకుడు చేస్తున్న సేవలకు గ్రామస్తులు గ్రామ పంచాయతీ ఆవరణలో గురువారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గురుప్రసాద్, రవవి, తిమ్మప్ప, పూజారి మహేందర్, రంగప్ప, శ్రీనివాసులు, పూజారి ఆంజనేయులు, డి.అంజి, మహదేవ్, నాగరాజ్, భీమప్ప, బి.శ్రీను ఉన్నారు.

## ఉదారతను చాటుకున్న కేటీ దొడ్డి ఎస్సై



ప్రమాదవశాత్తు గుడిసె దగ్ధం, నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న ఎస్సై శ్రీనివాసులు

**గద్వాల నవంబరు 1 ప్రభాతవార్త:** కేటిదొడ్డి మండలం ఎస్సై బిజ్జ శ్రీనివాసులు ఉదారతను చాటుకున్నారు. వివరాల్లోకి వెళితే గద్వాల నియోజకవర్గం కేటిదొడ్డి మండల కేంద్రంలోని సుజాత ఉరుకుంద వీరి కుటుంబం గుడిసెలో నిద్రిస్తుండగా గురువారం మధ్య రాత్రి షార్ట్ సర్క్యూట్ తో మంటలు చెలరేగటంతో గమనించిన ఉరుకుంద సుజాత వారి పిల్లలు కట్టుబట్టలతో బయటికి రావడం జరిగింది. ఒక్కసారిగా చెలరేగిన మంటలు పూర్తిగా గుడిసె కాలిపోయి దగ్ధం అవడం, గుడిసెలో ఉన్న నిత్యవసర సరుకులు, బట్టలు, గుడిసెలో నిలువ ఉంచిన పత్తి ఈ కుటుంబానికి సంబంధించిన ఆధార్‌కార్డులు ప్రతి ఒక్కటి పూర్తిగా మంటలో ఖాళీగా దగ్దం అయ్యాయి. ఇట్టి విషయం తెలుసుకున్న కేటిదొడ్డి మండలం ఎస్సై బిజ్జ శ్రీనివాసులు ఉదారతను చాటుకుని బాధిత కుటుంబానికి నిత్యావసర సరుకులు, దుప్పట్లు ఉరుకుంద సుజాత కుటుంబానికి అందజేశారు. మానవతా దృక్పథంతో బాధిత కుటుంబానికి సహాయంగా నిలబడినకేటిదొడ్డి మండలం ఎస్సై బిజ్జ శ్రీనివాసులుఅందరూ కృతజ్ఞతలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ఎస్సైతో పాటు వారి సిబ్బంది ఉన్నారు.

## మహనీయుల స్ఫూర్తితో రాష్ట్రంలో ప్రజాపాలన

### ఘనంగా ఇందిరాగాంధీ వర్ధంతి, సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి

**పెబ్బేరు నవంబరు 01 ప్రభాతవార్త:** పెబ్బేరు పట్టణ కాంగ్రెస్ పార్టీ ,మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వ ర్యంలో ఘనంగా ఇందిరాగాంధీ వర్ధంతి వేడుక, సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకను మండల,పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి దేశానికి వారు చేసిన సేవలను మరోసారి స్మరించుకుంటూ వారి ఆశయ సాధనకు అనుకూలంగా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.



మండల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు

# క్రీడల్లో జాతీయ స్థాయికి ఎదగాలి

◆ తెలంగాణ రాష్ట్ర మాజీ శాట్స్ చైర్మన్ అల్లిపురం వెంకటేశ్వర్‌రెడ్డి ◆ అండర్ 19 బాలుర కబడ్డీ జట్టుకు ట్రాక్ సూట్స్ అందజేత



కబడ్డీ జట్టుకు ట్రాక్‌సూట్స్ అందజేస్తున్న దృశ్యం

**చిన్నచింతకుంట, నవంబరు 01 ప్రభాతవార్త:** గ్రామీణ క్రీడాకారులు క్రీడల్లో మెలకువలను అందిపుచ్చుకొని జాతీయ స్థాయిలో రాణించాలని రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ అల్లిపురం వెంకటేశ్వ ర్‌రెడ్డి ఆకాంక్షించారు. శుక్రవారం మండలంలోని అల్లీపురం గ్రామంలో ఇందిరమ్మ మిని ఇండోర్ స్టేడియంలో వారం రోజుల పాటుగా తెలంగాణ రాష్ట్ర స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా అండర్ 19 బాలుర కబడ్డి శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర మాజీ శాట్స్ చైర్మన్ విచ్చేసి కబడ్డి క్రీడాకారులను పరిచయం చేసుకుని మాట్లాడుతూ మా స్వగ్రామంలోని అల్లిపురం మిని ఇండోర్ స్టేడియంలో ఉమ్మడి జిల్లా అండర్ 19 బాలుర కబడ్డి జట్టు శిక్షణ శిబిరాన్ని నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో కూడా మరెన్నో శిక్షణ శిబిరాలను నిర్వహించాలని కోరారు. నవంబర్ 3 నుండి 5వరకు అడ్డాకల్ మండలం రాచాలా గ్రామంలో జరిగే తెలంగాణ రాష్ట్ర స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 19 బాలుర కబడ్డి ఛాంపియన్‌షిప్‌లో గెలుపొందాలని క్రీడాకారులకు సూచించారు. ఉమ్మడి జిల్లా కబడ్డి జట్టు అండర్19 బాలురకు శాట్స్ మాజీ చైర్మన్ ట్రాక్ సూట్స్ అందజేశారు. కార్యక్రమంలో అల్లీపురం మిని ఇండోర్ స్టేడియం కబడ్డికోచ్ మల్లేష్,జూనియర్ అసిస్టెంట్ జి.నరేష్ గ్రామ మాజీ కో ఆప్షన్ మెంబర్ మహేందర్‌రెడ్డి, సీనియర్ కబడ్డి క్రీడాకారులు రాజు, ఆంజనేయులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు అండగా ప్రభుత్వం

### -మెస్ చార్జీల పెంపకంతో విద్యార్థుల హర్షం



పాఠశాల ఆవరణలో కేక్ కట్ చేస్తున్న దృశ్యం

**అచ్చంపేట, నవంబరు 01 ప్రభాతవార్త:** ప్రభుత్వ గురుకుల పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం గతంలో అందించే మెస్ చార్జీల కంటే ప్రస్తుతం మెస్ చార్జీలను పెంచి ఉత్తర్వులను జారీ చేయడంతో అచ్చంపేట నియోజకవర్గం వెల్టూరు మహాత్మాజ్యోతిరావుపూలే బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థినులతో కలిసి పాఠశాల ప్రిన్సిపాల్ యామిని, ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో విద్యార్థినులతో కలిసి కేక్‌ను కట్ చేసి సంబురాలు నిర్వహించుకున్నారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ యామిని మాట్లాడుతూ గతంలో విద్యార్థులకందే మెస్ చార్జీలను 40శాతం పెంచి విద్యార్థినులకు నాణ్యమైన భోజనాన్ని అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం దోహద పడుతుందని ఆమె పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థినీ, విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని, నాణ్యమైన విద్యను అందించే లక్ష్యంగానే రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతుందని, పేద విద్యార్థులను విద్యలో రాణించేందుకు కృషి చేస్తుందని ఆమె పేర్కొన్నారు.కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, పాఠశాల సిబ్బంది, విద్యార్థినులు తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ నిర్ణయం పేద విద్యార్థులకు బాసట



కళాశాల ఆవరణలో కేక్ కట్ చేస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, నవంబరు 01 ప్రభాతవార్త:** ప్రభుత్వ గురుకుల పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం గతంలో అందించే మెస్ చార్జీల కంటే ప్రస్తుతం మెస్, కాస్మోటిక్ చార్జీలను పెంచి ఉత్తర్వులను జారీ చేయడంతో మహాత్మాగాంధీ జ్యోతి బాపూలే ప్రభుత్వ జూనియర్ గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ బి.దమయంతి,ఉపాధ్యాయ బృందం, విద్యార్థినులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో విద్యార్థినులతో కలిసి ప్రిన్సిపాల్ బి.దమయంతి కేక్‌ను కట్ చేసి సంబురాలు నిర్వహించుకొని సీఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,బీసీ గురుకుల సంక్షేమ శాఖ మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బి.దమయంతి మాట్లాడుతూ గతంలో విద్యార్థులకందే మెస్ చార్జీలను 40శాతం పెంచి విద్యార్థినులకు నాణ్యమైన భోజనాన్ని అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం దోహద పడుతుందని ఆమె పేర్కొన్నారు.ప్రభుత్వ కళాశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థినీ, విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని,నాణ్యమైన విద్యను అందించే లక్ష్యంగానే రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతుందని, పేద విద్యార్థులను విద్యలో రాణించేందుకు కృషి చేస్తుందని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, పాఠశాల సిబ్బంది, విద్యార్థినులు తదితరులు ఉన్నారు.

# విద్యార్థులు జాతీయ స్థాయి క్రీడల్లో రాణించాలి

### -మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు తలసాని కృష్ణారెడ్డి



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు తలసాని కృష్ణారెడ్డి

**కల్వకుర్తిరూరల్, నవంబరు 01 ప్రభాతవార్త:** విద్యార్థులు జాతీయ స్థాయి క్రీడల్లో రాణించాలని మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు తలసాని కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం కల్వకుర్తి మండల పరిధిలోని మార్చాల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉమ్మడి పాలమూరు జిల్లా ఎస్‌జీఎఫ్ అండర్ -19 ఖోఖో, కబడ్డీ సెలక్షన్ రాష్ట్ర జాయింట్ సెక్రటరి యాదయ్యగౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు తలసాని కృష్ణారెడ్డి, ఎస్‌జీఎఫ్ మహబూబ్‌నగర్ జిల్లా సెక్రటరీ పాపిరెడ్డిలు హాజరై క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని, క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకొని రాష్ట్ర స్థాయిలో మన ప్రాంతానికి మంచి గుర్తింపును తీసుకొని రావాలని విద్యార్థినులకు సూచించారు. క్రీడల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థినులను రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక చేశారు. చదువుతో పాటు క్రీడల్లో మంచి నైపుణ్యం కలిగిన విద్యార్థులకు ఉద్యోగ అవకాశాల్లో 2శాతం రిజర్వేషన్ ఉంటుందన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ, మాజీ ఎంపీటీసీ గొడుగు జలాల్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ నిజామొద్దిన్,మాజీ వార్డు సభ్యులు నరేష్‌గౌడ్, నాయకులు కిశోర్‌రెడ్డి, నిజామొద్దిన్, సత్యపాల్, సీనియర్ క్రీడాకారులు రాజు, కృష్ణగౌడ్, సామ శ్రీనివాసులు, బాలరాజు, శివ,వ్యాయామ ఉపాధ్యాయులు ప్రసాద్, అంజి, సిద్దు, క్రీడాకారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# క్రీడలో యువత రాణించాలి: ఎస్సై కె రాణి



**వీపనగండ్ల నవంబరు 01 ప్రభాతవార్త:** యువత క్రీడలలో రాణించినప్పుడే వారి ఆలోచన విధానాలలో మార్పులు వస్తాయని వీపనగండ్ల ఎస్సై కె రాణి ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో దీపావళి పండుగ సందర్భంగా గంగమ్మ పాముకాటు జాతర పురస్కరించుకొని మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లా కబడ్డీ పోటీలను బిఆర్‌ఎస్‌పార్టీ నాయకులు వీపనగండ్ల మండల రైతుబంధు సమితి మాజీ అధ్యక్షులు మాందాపురం మల్లయ్య యాదవ్ ముంత శివ ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలు నిర్వహించారు. అదేవిధంగా ఫ్రెండ్స్ యూత్, అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై కె రాణి ముఖ్య అతిథిగా హాజరై కబడ్డీ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె యువకులను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో క్రీడలు నిర్వహించుకోవడం ఎంతో సంతోషదాయకమని పండుగల సందర్భంగా మరీ ఈ క్రీడలు నిర్వహించడం వల్ల యువత చెడు వ్యవనాలకు లోను కాకుండా వారి ఆలోచన విధానానికి అనుకూలంగా క్రీడలలో మలుచుకుంటారని ఆమె అన్నారు. ప్రస్తుతం యువత గంజాయి మత్తు పదార్థాలకు గురై వారి యొక్క జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని అలా కాకుండా గ్రామాలలో ఉండే పెద్ద మనుషులు యువతను సరైనటువంటి దారిలో పెట్టాలని ఆమె ఆకాంక్షించారు. క్రీడలు శరీర దారుఢ్యాన్ని కాక బుద్ధి మాంద్యాన్ని కూడా పెంచుతాయని ఆమె తెలిపారు. ఈ కబడ్డీ పోటీలకు ఉమ్మడి జిల్లా నుండి 36 టీములు పాల్గొన్నట్లు నిర్వాహకులు నల్ల పోతుల క్రాంతి కుమార్ తులసి మధుగని ఆంజనేయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోదల బీరయ్య యాదవ్, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి దొడ్ల బాల్‌రెడ్డి ,మండల మాజీ రైతు బంధు సమితి అధ్యక్షులు ఎత్తం కృష్ణయ్య యాదవ్ ,తెలంగాణ దండోరా రాష్ట్ర అధ్యక్షులు మీసాల రాము,మదిగ కాంగ్రెస్ పార్టీ కిసాన్ సేల్ మండల అధ్యక్షులు వెంకటరెడ్డి,గ్రామ రైతు కమిటీ అధ్యక్ష కార్యదర్శులు పోతుల వెంకట్‌రెడ్డి, మాందాపురం కృష్ణయ్య,డీలర్ బసవరాజుగౌడు,బాలస్వామి,కాంగ్రెస్ నాయకులు రవీందర్‌రెడ్డి, ముంత రాజు,మహేష్ నాయుడు, సంఘం వెంకటయ్య, ఆశన్న తదితరులు పాల్గొన్నారు.

# ఈ బుక్ ఎంతో ఉపయోగకరం

### పోటీ పరీక్షల అభ్యర్థులకు అందుబాటులో ఉంచుతాం: వైస్ ఛాన్సలర్ శ్రీనివాస్



ఈ బుక్‌ను విడుదల చేస్తున్న వీసీ శ్రీనివాస్

**మహబూబ్‌నగర్ బ్యూరో,నవంబరు 01 ప్రభాతవార్త:** ఫార్మసీ ఇతర పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే వారి ఈ బుక్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పాలమూరు విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ శ్రీనివాస్ తెలిపారు. పీయూలోని ఫార్మసీ కాలేజీలోని విభాగాధిపతి డా. ప్రభాకర్‌రెడ్డి రచించిన ఏ కాంప్రహెన్సీవ్ హ్యాండ్ బుక్ ఫార్మసిస్టు గ్రేడ్ 2ను వైస్ ఛాన్సలర్ శ్రీనివాస్ రిజిస్ట్రార్ మధుసూదన్‌రెడ్డితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఉపకులపతి మాట్లాడుతూ, జర్నల్స్, బుక్స్ రాయడం ద్వారా యూనివర్సిటీ నాక్ గ్రేడ్ మెరుగుపడుతుందని, ఫార్మసి పూర్తి చేసిన విద్యార్థులకు ఇండస్ట్రీలోనే కాకుండా ప్రభుత్వ శాఖలలో వివిధ స్థాయిలో ఉద్యోగాలు ఉంటాయన్నారు. ఇటీవల ప్రభుత్వము ఫార్మసిస్టు గ్రేడ్22, 732 పోస్టుల కోసం నోటిఫికేషన్ విడుదల చేసిందని, పోటీ పరీక్షల కోసం సన్నద్ధం అయ్యే అభ్యర్థుల కోసం లైబ్రరీ ఈబుక్స్‌ను అందుబాటులో ఉంచుతామని అన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ డా. మధుసూదన్‌రెడ్డి, ఫార్మసి కాలేజ్ ప్రిన్సిపల్ డా.నూర్జహాన్. విభాగాధిపతి డా.ప్రభాకర్‌రెడ్డి,డా. చిన్న దేవి,డా. ఈశ్వర్,డా.సైలెస్,డా.సుజాత, డా.రవికాంత్ పాల్గొన్నారు.

## ఖానాపూర్ కాంగ్రెస్‌లో ఫ్లెక్సీల రగడ

**ఆత్మకూరు నవంబరు 01 ప్రభాతవార్త :** మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూర్ పరిధిలోని ఖానాపూర్ కాంగ్రెస్‌లో శుక్రవారం రోజు మొత్తం నియోజకవర్గ శాసనసభ్యులు వాకటి శ్రీహరి పేరిట వెలసిన ఫ్లెక్సీలలో ఒక వర్గానికి చెందిన ఫోటో వేయడం లేదని మరో వర్గం కాంగ్రెస్ నాయకులు ఫ్లెక్సీలు చించి వేశారు. శాసన సభ్యులు వాకిటి శ్రీహరి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఉమ్మడి ఆత్మకూరు మండలంలో శుక్రవారం రోజు పలు సామాజిక సేవా కార్యక్రమాలు అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేసినప్పటికి మున్సిపల్ శివారులోని ఖానాపూర్ గ్రామంలోని కాంగ్రెస్ పార్టీలో మాత్రం వర్గవిభేదాలు తలెత్తి ఫ్లెక్సీలను చించి వేసుకోవడం ఒకరిపై ఒకరు తోపులాడుకోవడంతో గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు పద్ది చెప్పినప్పటికి వినకపోగా ఒకరిపై ఒకరు పోలీసులకు ఫిర్యాదు చేసుకునేందుకు ఆత్మకూర్ పోలీస్ స్టేషన్‌కు తరలి వెళ్లారు. ఇప్పటికే మండలంలోని కాంగ్రెస్ పార్టీలో నాలుగో వర్గాలుగా చలామణి అవుతున్న కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే జన్మదినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి ఫ్లెక్సీలలో రాష్ట్రస్థాయి నాయకుడికి అనుచరుడుగా కొనసాగుతున్న సంఘపు ఆగు వంశీ ఫోటోను ఫ్లెక్సీలో ఏర్పాటు చేయకపోవడం పట్ల పలువురు అభ్యంతర వ్యక్తం చేయడంతో పాటుగా ఫ్లెక్సీలను చించి వేయడంతో కాంగ్రెస్ పార్టీలో వర్గ విభేదాలు మరోసారి భగ్గుమన్నాయి ఏది ఏమైనప్పటికి గడిచిన రెండు నెలలుగా ఉమ్మడి ఆత్మకూరు మండలంలో కాంగ్రెస్ పార్టీలో జరుగుతున్న పరిణామాలను అధిష్ఠానం గుర్తించి పరిష్కార మార్గాన్ని చూపించాల్సిందిగా పలువురు కాంగ్రెస్ సీనియర్ నాయకులు విజ్ఞప్తి చేస్తున్నారు. శుక్రవారం రోజు జరిగిన ఫ్లెక్సీలు రగడకు సంబంధించి ఆత్మకూరు ఎస్సై నరేందర్‌ను ప్రభాతవార్త వివరణ కోరగా తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని వివరించారు.

## ఘనంగా వాసవీమాత పల్లకిసేవ

**దేవరకద్ర,నవంబరు 01 ప్రభాతవార్త:** దేవరకద్రలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో శుక్రవారం అమ్మవారి పల్లకిసేవ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ప్రతి శుక్రవారం అమ్మవారి పల్లకిసేవ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. అందులో భాగంగానే ఈ పవిత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు.అలాగే అమ్మవారికి అభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని పల్లకిలో తీసుకొని దేవస్థానం చుట్టూ ప్రదక్షిణలు నిర్వహించారు. పురోహితుల వేదమంత్రాలు, భక్తులు హరినామస్మరణల మధ్య ఈ సేవ ముందుకు కదిలింది. అనంతరం అమ్మవారికి అర్చకుడు హరిశంకరశర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు తదితర పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవిమాత అమ్మవారు భక్తులకు అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేశారు.అమ్మవారికి అభిషేకం నిర్వహించారు.

**ఘనంగా కుంకుమార్చన:** దేవస్థానంలో శ్రీ చక్రాలతో అమ్మవారికి కుంకుమార్చన పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు.అలితా సహస్రనామపారాయణం కార్యక్రమాన్ని కూడ నిర్వహించారు. పంచామృతాలతో అమ్మవారికి ప్రత్యేక అభిషేక పూజ నిర్వహించారు.మహామంగళహారతి,ప్రసాదవితరణ తదితర కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ అధ్యక్షుడుకల్యకన్నయ్యశెట్టి,మహిళాసంఘంఅధ్యక్షురాలు గుద్దేటి మంజులరాణి, జిల్లా విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు గుద్దేటి చంద్రయ్య, స్థానిక ఆర్యవైశ్యులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## పెరిగిన భోజన కాస్మొటిక్ ఛార్జీలు

**ఉప్పునుంతల, నవంబరు 01 ప్రభాతవార్త :** సాంఘిక సంక్షేమ శాఖతో పాటు వివిధ శాఖల అధ్వర్యంలో నిర్వహిస్తున్న వసతి గృహాలు,గురుకులాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థినీ, విద్యార్థులకు ప్రతినెల చెల్లించే డైట్ కాస్మొటిక్ చార్జీలను పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసింది. పెరిగిన చార్జీల ప్రకారం మూడవ తరగతి నుండి ఏడవ తరగతి విద్యార్థినీ, విద్యార్థులకు రూ.950 నుండి రూ.1330 వరకు భోజన చార్జీలను పెంచారు. 8వతరగతి నుండి పదవ తరగతి వరకు విద్యనభ్యసిస్తున్నవిద్యార్థినీ విద్యార్థులకు1100లనుంచి రూ.1540 వరకు మెస్ ఛార్జీలను పెంచినట్లు ఉత్తర్వులలో పేర్కొన్నారు.ఇంటర్ నుంచి పిజి వరకు రూ.1500 రూ.2100 వరకు పెంపుదల చేశారు.అదేవిదంగా కాస్మొటిక్ చార్జీలను మూడో తరగతి నుండి ఏడవ తరగతి విద్యార్థినిలకు రూ.55 నుండి రూ. 175వరకు పెంపుదల చేశారు. 8 నుంచి పదవ తరగతి విద్యార్థినిలకురూ.75 నుండి రూ. 275కు పెంచారు. బాలురకు మూడవ తరగతి నుంచి ఏడవ తరగతి వరకు విద్య నభ్యసించే విద్యార్థులకు రూ.62నుండిరూ.159 వరకు పెంచారు. ఎనిమిదవ తరగతి నుంచి పదవ తరగతి విద్యార్థులకు రూ.62 నుండి రూ.200ల వరకు పెంపుదలను వర్తింపజేశారు. ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న డైట్ కాస్మొటిక్ చార్జీల పెంపు నకై ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకుని ఉత్తర్వుల జారీ చేయడం పట్ల విద్యార్థి సంఘాలు ప్రత్యేకంగా హర్షం వ్యక్తం చేస్తున్నాయి.

## విద్యుత్తు సమస్యల పరిష్కారం కోసం వినియోగదారులకు అవగాహన సదస్సు

**వనపర్తి రూరల్ నవంబరు 01 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా విద్యుత్ వినియోగదారులందరికీ తెలియజేయడమేమనగా తేదీ 03.11.2024 రోజు ఉదయం 10:30 గంటలకు విద్యుత్ డివిజనల్ ఇంజనీర్ కార్యాలయం ప్రాంగణం నందు వినియోగదారుల అవగాహన దినోత్సవం నిర్వహించబడును. అట్టి కార్యక్రమంలో విద్యుత్ వినియోగదారుల బిల్లింగ్ సమస్యలు, సరఫరాలోఅంతరాయాలు, ట్రాన్స్ఫార్మర్‌ల (నియంత్రికల) ఏర్పాటు, స్తంభాల ఏర్పాటు వంటి విషయంలో పరిష్కారం కొరకు ఏదైనా సమస్య ఉన్నచో తెలియజేయగలరు.కాబట్టి ఈ సదా అవకాశాన్ని వనపర్తి జిల్లా విద్యుత్ గృహ,వ్యాపార, పరిశ్రమల, వ్యవసాయ వినియోగదారులు వినియోగించుకోగలరని వనపర్తి టిజిఎస్‌పిడిసిఎల్ డివిజినల్ ఇంజనీర్ ఎ.శ్రీనివాస్, ఓ.రాజశేఖర్ తెలియపరిచారు.

## సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

**పెబ్బేరు నవంబరు 01 ప్రభాతవార్త:** పెబ్బేరు మున్సిపల్ పరిధిలో శుక్రవారం రోజు వనపర్తి ఎమ్మెల్యే తూడిమేఘారెడ్డి ఆదేశాల మేరకు 6 వార్డ్ ఇంచార్జ్‌గా ధూపం సర్వేశ్ ఆధ్వర్యంలో బాధితులు వెంకటేశ్వరమ్మ, తెలుగు శ్రీనివాసులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. కార్యకర్తల ద్వారా ఇంటి దగ్గరికి వచ్చి చెక్కులు పంపిణీ చేసినందుకు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ రాముడు, కంచరాముడు, రాజాగౌడ్,కృష్ణయ్య గౌడ్, మంజు,శివయ్య,కురుమూర్తి, కృష్ణయ్య పాల్గొన్నారు.

## ఎస్‌జిఎఫ్ అండర్ 17 కబడ్డీ పోటీల ప్రారంభం

**పెబ్బేరు నవంబరు 01 ప్రభాతవార్త :** పెబ్బేర్ పట్టణంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో శుక్రవారం రోజు ఎస్ జి ఎఫ్ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా స్థాయి అండర్ 17 బాల బాలికల కబడ్డీ పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి అట్టి పోటీలను ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణ శ్రీ ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ మాట్లాడుతూబాల బాలికలు చదువుతోపాటు క్రీడల్లో కూడా ఉత్సహం కనబరుస్తూ ముందుకెళ్లాలని క్రీడల వల్ల మానసికంగాశారీరకంగా ధృడంగా ఉంటారని ఈ క్రీడలలో తగిన జాగ్రత్తలు తీసుకోని స్నేహపూర్వకంగా ఉంటూ క్రీడా స్ఫూర్తిని నిలపాలని కోరారు.మున్సిపల్ వైస్‌చైర్మన్ కర్రె స్వామి, కెఎల్‌ఆర్ స్పోర్ట్స్ అధినేత కృష్ణకుమార్‌రెడ్డి, అఫ్సర్, పట్టణ యువ నాయకులు మేకల ఎల్లయ్య,ఎద్దుల సాయినాథ్, నిర్వా హకులు క్రీడాకారులు,క్రీడాభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇంటింటి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి

■ గద్వాల జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్

**గద్వాల, నవంబరు 1, ప్రభాతవార్త:** సామాజిక, విద్య, ఆర్థిక, ఉద్యోగ, రాజకీయ, కుల సమగ్ర సర్వేకు ఎన్యూమరేటర్లు ఇంటింటి ప్రణాళికలను క్షేత్ర స్థాయిలో సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ అధికారులకు ఆదేశించారు. శుక్రవారం మల్దకల్ మండలంలోని సద్దనోనిపల్లి గ్రామంలో త్వరలో చేపట్టనున్న ఇంటింటి సర్వే నిర్వహణ సన్నద్ధతను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నవంబర్ 1 నుండి 3వ తేదీ వరకు సర్వే ఎన్యూమరేటర్లు ఇంటింటికి వెళ్లే ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని అన్నారు. సర్వే ప్రారంభానికి ముందు గ్రామస్తులందరికి సమాచారం చేరే విధంగా ప్రచారం నిర్వహించాలన్నారు. ప్రజలు ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు, పట్టాపాస్ పుస్తకాలు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. తద్వారా సర్వే సులభం అవుతుందని అన్నారు. నవంబర్ 1వ తేది నుంచి 3 వరకు ఇండ్ల జాబితా సేకరించి ఇంటింటికి స్టిక్కర్స్ అతికించాలని సూచించారు. గ్రామ పంచాయితీ సెక్రటరీతో మాట్లాడుతూ ప్రతిరోజు ఎన్యూమరేటర్లు ఎంతమందిని సర్వే చేస్తున్నారో, ప్రతి ఇంటికి వివరాలను అడిగి తెలుసుకున్నారు. పంచాయితీ సెక్రెటరీ మా దగ్గర ఇద్దరు ఎన్యూమరేటర్లు ఉన్నారని, 282 ఇళ్లు ఉన్నాయని, ప్రతి ఎన్యూమరేటర్ 14 ఇళ్లు సర్వే చేస్తామని కలెక్టర్‌కు తెలిపారు. సర్వేలో భాగంగా 2011 భారత గణాంక విభాగం సర్వేలోని లే అవుట్ మ్యాప్‌ను ప్రాథమిక ఆధారంగా ఉపయోగించాలని ఆదేశించారు. ఇళ్లలిస్టు సర్వే చేసేటప్పుడు, ఈ మ్యాప్ ఆధారంగా ప్రతి ఒక్క ఇంటి వివరాలు పకడ్బందీగా సేకరించాలని పేర్కొన్నారు. ఒకే ఇంట్లో ఒకటి కంటే ఎక్కువ కుటుంబాలు ఉంటే వాటిని 1/1,1/2,1/3 వంటి లేబులింగ్ విధానం ద్వారా వేర్వేరుగా నమోదు చేయాలని సూచించారు. ఈ విధంగా లేబులింగ్ చేయబడిన ఇంటిసంఖ్యల్లో మార్పు లేకుండామ్యాప్‌లో స్థితి అలాగే ఉంచాలన్నారు. కానీ కొత్తగా నిర్మించిన ఇళ్లు లేదా కూలిన ఇళ్లు ఉంటే, ఆ వివరాలను మ్యాప్‌లో సరిచేయాలని ఆదేశించారు.హౌజింగ్‌లిస్టు అయినప్రతి ఇంటికి ముఖ్య ద్వారానికి ప్రక్కన స్టిక్కర్‌ని అతికించాలన్నారు. ఇంటింటి సర్వే నవంబర్ 6 నుండి18వ తేదీ వరకు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సర్వే పూర్తయ్యాక నవంబర్ 19 నుండి 27వ తేది వరకు డేటా ఎంట్రీ పనులను ఎలాంటి తప్పులు లేకుండా సర్వే పక్కగా చేయాలని,ఏ ఒక్క విషయం తప్పి పోకుండా అన్ని వివరాలు సేకరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ, ఎంపిడిఓ ఆంజనేయరెడ్డి, ఎన్యూమరేటర్లు పాల్గొన్నారు.



సద్దలోనిపల్లిలో ఇంటింటి సర్వే నిర్వహణ పరిశీలిస్తున్న కలెక్టర్ సంతోష్

## ముళ్ళ పొదలో పసికందు అర్ధనాదాలు



ముళ్ళ కంపలో వదిలిన శిశువు



ఆత్మకూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో శిశువును పరిశీలిస్తున్న అధికారులు

**అమరచింత నవంబరు 01 ప్రభాత వార్త:** మానవత్వం మంట కలిపిన వేళ పసికందు పుట్టగానే ముళ్ళ కంప పొదలో అర్ధనాదాలతో గ్రామస్తులను కంటతడి పెట్టిన సంఘటన శుక్ర వారం అమరచింత మండలంలోని కృష్ణంపల్లి గ్రామంలో చోటుచేసు కుంది.కృష్ణం పల్లి గ్రామ రైతులు తమ పొలాలకు వెళుతుంటే శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ సమీపంలో ముళ్ళకంప పొదలో పసికందు అరుపులు వినబడడంతో రైతులు అక్కడికి వెళ్లి చూడడంతో పసికందుగా గుర్తించారు. వెంటనే గ్రామస్తులు అంగన్వాడి టీచర్ శశికళకు సమాచారం ఇవ్వడంతో ఆమె ఎంపీడీఓ తహశీల్దార్ ఐసిడిఎస్ అధికారులకు సమాచారం ఇచ్చారు. అధికారుల ఆదేశాల మేరకు పసికందును ఆత్మకూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మహిళా శిశుకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ప్రభుత్వ వైద్యుల ఆదేశాల మేరకు శిశువును వనపర్తి ఏరియా ఆసుపత్రికి తరలించారు. తహశీల్దార్ రవికుమార్ ఎంపీడీఓ శ్రీనివాసులు ఐసిడిఎస్ సూపర్వైజర్ నర్మదా ఉన్నారు.

## సౌత్‌జోన్ బాస్కెట్‌బాల్ పోటీలలో విజేతలుగా నిలవాలి

**మహబూబ్‌నగర్, నవంబరు 01 ప్రభాతవార్త:** నేటి నుండి 5వ తేదీ వరకు బెంగుళూరు రాష్ట్రంలోని క్రైస్ట్ యూనివర్సిటీలో జరిగే బాస్కెట్ బాల్ పోటీలలో విజేతలుగా నిలవాలని పాలమూరు విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డా.మధుసూదన్ ఆకాంక్షించారు. పాలమూరు విశ్వవిద్యాలయ ఆవరణలో క్రీడాకారులకు కిట్ల పంపిణీ కార్యక్రమంలో హాజరై పాలమూరు విశ్వవిద్యాలయ జట్టుకు ఎంపికైన క్రీడాకారులను అభినందించారు. తమలోని నైపుణ్యాలను కనబర్చి విశ్వవిద్యాలయం గుర్తింపు సాధించాలని అన్నారు. కార్యక్రమంలో పాలమూరు విశ్వవిద్యాలయ వ్యాయామ ఉపాధ్యాయుడు డా. శ్రీనివాస్, ఆదర్శ డిగ్రీ కళాశాల వ్యాయామ ఉపాధ్యాయులు మహ్మద్ ఇలియాస్, కృష్ణ పాల్గొన్నారు.



బాస్కెట్‌బాల్ పోటీలకు ఎంపికైన జట్టు

## జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్‌కు ఘన సన్మానం

**ఇటిక్యాల, నవంబరు 01 ప్రభాత వార్త:** మండల పరిధిలోని ఎర్రవల్లి గ్రామ మాజీ ఎంపిటిసి నీలిలక్ష్మి శ్రీనివాసులును జోగులాంబ గద్వాల జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్‌గా ప్రభుత్వం నియమించగా ఆయన ఇటీవల పదవి ప్రమాణ స్వీకారం నిర్వహించారు. శుక్రవారం ఎర్రవల్లిలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ నీలి శ్రీనివాసులును యాక్తాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఘనంగా శాలువా పూలమాలలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు యువరాజు, ఆదాము,లక్ష్మిరెడ్డి, ఎల్లారెడ్డి, రవిబాబు, అశోక్, నవీన్‌కుమార్, కిరణ్, శేషన్న పాల్గొన్నారు.



గ్రంథాలయ సంస్థ ఛైర్మన్‌ను సన్మానిస్తున్న దృశ్యం

## వేముల శివారులో గుంతలు పడ్డ రోడ్డుపై శ్రమదానం

**ఇటిక్యాల, నవంబరు 01 ప్రభాతవార్త :** మండల పరిధిలోని జాతీయ రహ దారి నుండి వేముల గ్రామం వరకు ఉన్న బిటి రోడ్డు గుంతల మయంగా మారడంతో ఆయా గ్రామాలకు అదేవిధంగా వేముల గ్రామానికి ద్విచక్ర వాహనాలపై వెళ్తుండగా అదుపు తప్పి కిందపడి గాయాల పాలైన ఘటనలు ఎన్నో ఉన్నాయి. ప్రభుత్వం గుంతలు పడ్డ బిటి రోడ్డుపై మరమ్మతులు చేపట్టక పోవడంతో వేముల గ్రామానికి చెందిన మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు జగదీశ్‌రెడ్డి గ్రామానికి చెందిన యువకులతో కలిసి గుంతలు పడ్డ రోడ్డుపై మట్టిని వేసి ద్విచక్ర వాహనాల ప్రయాణీకులకు ఇబ్బందులు లేకుండా చేశారు. శుక్రవారం గుంతలు పడ్డ రోడ్డుపై మట్టిని గ్రామ యువకులతో అలాగే గ్రామ కార్మికులతో కలసి గుంతలు పడ్డ రోడ్డుపై మట్టినివేసి శ్రమదానం చేశారు. రోడ్డుపై పడిన గుంతలపై ప్రయాణీకులు అవస్థలు పడుతూ అలాగే వెళ్తున్న అధికారులు పట్టించుకోకపోవడంతో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు జగదీష్‌రెడ్డి ఆధ్వర్యంలో గుంతలు పడ్డ రోడ్డుపై మట్టిని వేసి గుంతలు లేకుండా చేశారు. కొన్ని నెలల నుండి గ్రామ పంచాయతీలకు నిధులు లేకపోవడంతో గ్రామాల అభివృద్ధి జరగడం లేదని బిజెపి నాయకుడు జగదీశ్‌రెడ్డి వాపోయారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు నిధులు విడుదల చేసి గ్రామాలలో రోడ్ల నిర్మాణం చేపట్టి అభివృద్ధి చేయాలన్నారు.



గ్రామ యువకులతో కలిసి మట్టిని వేస్తున్న మండల బిజెపి నాయకులు

## రిటైర్మెంట్ పొందిన ఉపాధ్యాయుడికి ఘనంగా సన్మానం

### విరామ జీవితాన్ని ఆయురారోగ్యాలతో గడపాలి : వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**పెబ్బేరు నవంబరు 01 ప్రభాతవార్త :** పెబ్బేరు మున్సిపాలిటీ ఈ నెల 29వ తేదీన పెబ్బేరు మండలం యాపర్ల జిల్లా పరిషత్ హై స్కూల్ పదవి విరమణ పొందిన పెబ్బేరు మున్సిపాలిటీ కి చెందిన ఖాజా మైనొద్దీన్ దంపతులను గురువారం పెబ్బేరు పర్యటనలో ఉన్న వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి వారి ఇంటికి వెళ్లి శాలువా,పూలమాలలతో ఘనంగా సత్కారించి వారికి జ్ఞాపిగా దంపతుల చిత్రపటాన్ని వారికి బహుమతిగా అందచేసి, వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. అనంతరం పెబ్బేర్ మండల కేంద్రంలోని షేక్ అలీ బాబా దర్గా ఉర్సు ఉత్సవాల్లో గురువారం వనపర్తి ఎమ్మెల్యే తూడిమేఘారెడ్డి పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమం లో పెబ్బేరు మండలం కాంగ్రెస్ నాయకులు, శ్రేణులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా మఖ్తల్ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

**ఆత్మకూరు నవంబరు 01 ప్రభాతవార్త:** మఖ్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు వాకిటి శ్రీహరి జన్మదిన వేడుకలను మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని కాంగ్రెస్ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ఎమ్మెల్యే జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం రోజు వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మొగలి గంగాధర్ గౌడ్ నేతృత్వంలో పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు బ్రెడ్లు పంపిణీ చేయగా మఖ్తల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తులసిరాజు యాదవ్ ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరమేష్ మాజీ మండల అధ్యక్షులు రహమతుల్లా ఆత్మకూర్ పట్టణ అధ్యక్షులు నల్లగొండ శ్రీనివాసులు నేతృత్వంలో పట్టణంలోని సాయి బాబా దేవాలయ ప్రాంగణంలో ఎమ్మెల్యే జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని దాదాపు 300 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మణివర్ధన్ రెడ్డి,నాగేష్ ,వెంకటన్న,ఎస్టిడి శ్రీనివాసులు ,ఖానాపురం తిరుపతయ్య,వెంకటేష్ తదితరులతో పాటుగా పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సాయిబాబా దేవాలయ ప్రాంగణంలో అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం



అమరచింతలో మఖ్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి జన్మదిన నిర్వహిస్తున్న దృశ్యం

**అమరచింత నవంబరు 01 ప్రభాతవార్త :** మఖ్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరిజన్మదిన వేడుకలు శుక్రవారం కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పార్టీ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ కట్ట దగ్గర ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి జన్మదిన వేడుకలు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి, అయూబ్ ఖాన్,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కేజీ మహేందర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీలు మహంకాళి విష్ణు ,తిరుమలేష్ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ మైనార్టీ యూత్ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం దగ్గర మఖ్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి జన్మదిన వేడుకలు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు తైఫిక్, అల్తాఫ్ కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అలాగే అమరచింత మండలంలోని నందిమల్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మఖ్తల్ ఎమ్మెల్యే, డాక్టర్ వాకిటి శ్రీహరి జన్మదినం సందర్భంగా చింతల ముని స్వామి ఆలయంలో ప్రత్యేక పూజల తో పాటు అభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ నాయకులు పోసిరి గారి విష్ణు, హనుమంతు నాయక్, ప్రకాశం శ్యాం కుమార్, శ్రీధర్, బాలరాజ్ ,ప్రభుదాస్, రాజేశ్వర్‌రెడ్డి ,సవరన్న ,దేవరాజ్,నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

## డైట్, కాస్మొటిక్ చార్జీలు పెంచటం హర్షణీయం

### పొలిటికల్ జెఎసి ఛైర్మన్ రాచాల యుగేంధర్‌గౌడ్

**వనపర్తి టౌన్ నవంబరు 01 ప్రభాతవార్త:** వివిధ శాఖల ఆధ్వర్యంలోని హాస్టళ్లు, గురుకులాలు, ఇతర విద్యా సంస్థల్లోని విద్యార్థినీ, విద్యార్థులకు ప్రతి నెలా చెల్లించే డైట్, కాస్మొటిక్ చార్జీలు పెంచుతూ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు.ప్రజా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయటం పై బిసి పొలిటికల్ జెఎసి ఛైర్మన్ రాచాల యుగేంధర్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. డైట్ ఛార్జీల విషయానికొస్తే 3 నుంచి 7వ తరగతి విద్యార్థిని విద్యా ర్థులకు రూ 950 నుంచి రూ.1330 కు 8నుంచి 10వ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు రూ.1100 నుంచి రూ.1540 కు, ఇంటర్ నుంచి పీజీ వరకువిద్యార్థినీ విద్యార్థులకు 1500 నుంచి2100కు పెంచారన్నారు.కాస్మొటిక్ చార్జీల విషయానికొస్తే అమ్మాయిలకు3 నుంచి 7వ తరగతి విద్యార్థినులకు రూ.55 నుంచి 175కు,8 నుంచి 10వతరగతి విద్యార్థినీలకు రూ.75 నుంచి రూ.275కు పెంచారని, అబ్బాయిలకు 3 నుంచి 7వ తరగతి విద్యార్థులకు రూ.62 నుంచి150కు,8నుంచి 10వతరగతి విద్యార్థులకు రూ.62 నుంచి రూ.200కు పెంచారన్నారు. విద్యార్థుల శ్రేయ స్సును దృష్టిలో ఉంచుకొని డైట్,కాస్మొటిక్ చార్జీలుపెంచిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కి విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశంకి కృతజ్ఞతలు తెలిపారు.

## నియోజకవర్గంలో ఇసుక కొరత సమస్యను పరిష్కరించాలి



మాట్లాడుతున్న భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.శ్రీనివాసులు

**కల్వకుర్తి, నవంబరు 01 ప్రభాతవార్త:** నియోజకవర్గంలో ఏర్పడిన ఇసుక కొరతను పరిష్కరించి భవన నిర్మాణ కార్మిక రంగానికి సహకరించాలని భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.శ్రీనివాసులు పేర్కొన్నారు. కల్వకుర్తి పట్టణంలోని భవన నిర్మాణ కార్మికుల సంఘం భవన్‌లో శుక్రవారం తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం కల్వకుర్తి కమిటీ విస్తృత సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.శ్రీనివాసులు మాట్లాడుతూ గత రెండు నెలలుగా ఇసుక కొరత వల్ల నిర్మాణ కార్మికులకు పనులు దొరకక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, కుటుంబ పోషణ కోసం అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.గత 15 రోజుల క్రితం ఇసుక కొరత విషయం గురించి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి దృష్టికి తీసుకెళ్లామన్నారు. ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు ఇప్పటికైన స్పందించి నియోజకవర్గంలో ఏర్పడిన ఇసుక కొరతను తొలగించాలన్నారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు ప్రభాకర్, యాదయ్య, రాజుగౌడ్, రాజు, మల్లయ్య తదితరులు ఉన్నారు.

## ఘనంగా కేదారేశ్వరి వ్రతాలు

**వెల్దండ, నవంబరు 01 ప్రభాతవార్త:** దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో దీపావళి పర్వదిన వేడుకలనుప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు.ఇండ్లలో సత్యనారాయణ వ్రతాలతోపాటు కేదారేశ్వరి వ్రతాలు, నోములు ఘనంగా నిర్వహించి దీపాకాంతులను వెలగించి బాణసంచా కాల్చి సంబురాలు నిర్వహించుకున్నారు.దీంతోపాటు లక్ష్మి దేవి పూజలు నిర్వహించారు.

## సమగ్ర ఇంటి కుటుంబ సర్వే సామాగ్రి పంపిణీ

**వెల్దండ, నవంబరు 01 ప్రభాతవార్త:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన సమగ్ర ఇంటి కుటుంబ సర్వేకు పకడ్బంది చర్యలు చేపట్టింది. శుక్రవారం నుంచి ప్రారంభమైన సమగ్ర ఇంటి కుటుంబ సర్వేలకు ఎంపీడీఓ కార్యాలయంలో సత్యపాల్‌రెడ్డి,ఎంపీఓ లక్ష్మణ్‌లు పంచాయతీ కార్యదర్శులు, ఎన్యూలరేటర్లకు, సూపర్‌వైజర్లకు అందించారు. ఈ నెల 3వ తేదీ సాయంత్రం వరకు సమగ్ర సర్వేను పూర్తి చేయాలని ఆదేశించారు. దీంతో పూర్తి చేసిన నివేదిక పూర్తి భద్రతగా అందించాలన్నారు.



## నేడు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కుల గణనపై సమావేశం

**కల్వకుర్తి, నవంబరు 01 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనున్న సమగ్ర సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ, కులాల సర్వేపై చర్చించేందుకు కుల గణనపై శనివారం ఉదయం 11 గంటలకు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సమావేశం నిర్వహిస్తున్నట్లు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాయితీ విజయ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేస్తున్నారని ఆయన తెలిపారు. కల్వకుర్తి నియోజకవర్గంలోని ప్రజా ప్రతినిధులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, పట్టణ, మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు, కౌన్సిలర్లు, అనుబంధ సంఘాల నాయకులు హాజరై విజయవంతం చేయాలని ఆయన పేర్కొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులు కేవీఎన్‌రెడ్డికి ఘన సన్మానం



కేవీఎన్‌రెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, నవంబరు 01 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులుగా నియమితులైన తెలంగాణ ఉద్యమనేత కేవీఎన్‌రెడ్డి గెస్ట్ లెక్చరర్స్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సదానందం గౌడ్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. తెలంగాణ ఉద్యమ నేత,పాలమూరు జిల్లా జలసాధన సమితి నాయకులు, వ్యవసాయాన్ని ప్రాణప్రదంగా భావించే రైతు బిడ్డ జెడ్పీటీసీ, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కేవీఎన్‌రెడ్డి రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులుగా నియమించడం సంతోషదాయకమనిసదానందంగౌడ్‌పేర్కొన్నారు. కార్యక్రమంలో గెస్ట్ లెక్చరర్ల సంఘం జిల్లా నాయకులు భీమేశ్వర్, బాల్‌రాజు, శ్రీనివాస్, లక్ష్మణ్, నాగరాజు ఉన్నారు.

## గర్భిణీలకు పాలు, బ్రెడ్లు పంపిణీ

**మక్తల్ టౌన్,నవంబరు 01 ప్రభాతవార్త:** మక్తల్ ఎమ్మెల్యే డా. వాకిటి శ్రీహరి జన్మదినం సందర్భంగా ఆయన జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు ముఖ్య నాయకుల సమన్వయంతో పడమటి ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, పెద్ద ఎత్తున అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ సివిల్ ఆసుపత్రిలో పండ్లు, బ్రెడ్లు, ప్రభుత్వ సివిల్ ఆసుపత్రిలో పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు జి.లక్ష్మారెడ్డి, కట్ట సురేష్‌కుమార్ గుప్త, గణేష్‌కుమార్, ఆనంద్‌గౌడ్, అశోక్‌గౌడ్, గొల్లపల్లి నారాయణ, కృష్ణయ్యగౌడ్, నాగిరెడ్డి, శివరాంరెడ్డి, వల్లంపల్లి లక్ష్మన్న, కావలి తాయప్ప, వాకిటి శ్యామ్, గాయత్రి అనిల్, అంజప్ప పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సీఎం



ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న సీఎం రేవంత్‌రెడ్డి

**మక్తల్,నవంబరు 01 ప్రభాతవార్త :** మక్తల్ ఎమ్మెల్యే డా. వాకిటి శ్రీహరి 53వ జన్మదినం సందర్భంగా శుక్రవారం హైదరాబాద్‌లోని సీఎం రేవంత్‌రెడ్డి నివాసంలో ఆయనను ప్రత్యేకంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను సీఎం రేవంత్‌రెడ్డి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మరింత ఉన్నతంగా ఎదగాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆకాంక్షించినట్లు ఎమ్మెల్యే శ్రీహరి తెలిపారు.

## ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా అన్నదానం



**మక్తల్,నవంబరు01 ప్రభాతవార్త:** మక్తల్ ఎమ్మెల్యే డా.వాకిటి శ్రీహరి జన్మదినం సందర్భంగా శుక్రవారం మండలంలోని కర్నిశ్రీ గుంటి రంగస్వామి ఆలయం వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. అంతకు ముందు ఎమ్మెల్యే జన్మదినాన్ని పురస్కరించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు గణేష్‌కుమార్,నాయకులు కట్టసురేష్, కృష్ణయ్య గౌడ్, ఈద భీమేష్, గాసం నరసింహ, కటికెలి హనుమంతు, వాకిటి అంజప్ప, కటికెలి పాండు,ఉట్కూర్ శ్రీను, ఎద్దుల హనుమంతు, దండు శ్రీను, మహబూబ్‌పాష పాల్గొన్నారు.

## జూదం,కోడిపందాలు నిర్వహిస్తే కఠినమైన చర్యలు తీసుకుంటాం : ఎస్సై

**వీపనగండ్ల నవంబరు 01 ప్రభాతవార్త:** వీపనగండ్ల మండల కేంద్రంలో కానీ చుట్టుపక్కల గ్రామీణ ప్రాంతాలలో మండలంలో ఎక్కడైనా గాని దీపావళి పండుగ సందర్భంగా కానీ గంగమ్మ పాముకాటు జాతర సందర్భంగా కానీ మండలంలో కోడి పందాలు,జూదములాంటి తదితర ఆటలుఏమైనా చట్టానికి విరుద్ధంగా ఉండే వాటిని వ్యవహరిస్తే వ్యవహరించినటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వీపనగండ్ల ఎస్సై కె రాణి శుక్రవారం పాత్రికేయులకు తెలిపారు.ఆమె ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాలలో పండుగను భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవాలని ప్రజలుఎలాంటి అవవాంఛనీయ సంఘట నలు జరగకుండా చూసుకోవాలనిఆమె తెలిపారుయువకులు క్రీడలు నిర్వహించుకోవాలని ఆమె తెలిపారు.యువకులు క్రీడలు నిర్వహించుకొని ఎలాంటి గొడవలకు తావు లేకుండా శాంతి భద్రతలకు విఘాతం కలిగించకుండా సహకరించాలని ఆమె ప్రజలను కోరారు.

## ప్రమాదవశాత్తు బావిలో పడి వ్యక్తి మృతి

**ఖిల్లాఘణపురం నవంబరు 01 ప్రభాతవార్త :** ప్రమాదవశాత్తు బావిలో జారిపడి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది.ఎస్సై సురేష్ గౌడ్ కథనం ప్రకారం బాలాజీ పేట గ్రామానికి చెందిన కొత్త గొల్ల శ్రీనివాసులు వయస్సు 42 సంవత్సరములు గత నెల 31 గురువారం ఉదయం తన వ్యవసాయ పొలం వద్దకు వెళ్లి మంచినీళ్ళ బావి దగ్గర స్నానం చేస్తుండగా ప్రమాదవశాత్తు బావిలో జారిపడి మృతి చెందాడని భార్య కొత్త గొల్ల శశికళ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## వీరభద్ర స్వామి దేవాలయ ఆవరణలో అన్న ప్రసాదం



**ఖిల్లాఘణపురం నవంబరు 01 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని వీరన్న గట్టుపై వెలసిన శ్రీ ఘన లింగేశ్వర భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవాలయం ఆవరణలో అమావాస్య సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించడం జరిగిందని కుమ్మరి గోపి తెలిపాడు. ఉమ్మడి జిల్లా నలుమూలల నుండి, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం భక్తులకు దాతల సహకారంతో యధావిధిగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు పెద్దలు పాల్గొన్నారు.

## ఘనంగా దీపావళి పర్వదిన వేడుకలు



బాణాసంచా కాల్చుతున్న యువకులు, మహిళలు, చిన్నారులు

**తెల్కపల్లి,నవంబరు 01 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో పరిసర గ్రామాల్లో శుక్రవారం దీపావళి పర్వదిన వేడుకలు ప్రజలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. లక్ష్మీదేవి నోములు ఉన్నవారు వేద పండితుల ఆధ్వర్యంలో నోముల వ్రతాలు నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. ఇల్ల ముందు దేవాలయ ప్రాంగణాల్లో దీప జ్యోతులను వెలిగించారు. అనంతరం బాణాసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు.

## డైట్ కాస్మొటిక్ ఛార్జీల పెంపుపై హర్షం

**తెల్కపల్లి,నవంబరు 01 ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం వివిధశాఖల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంక్షేమ వసతి గృహా లలో, గురుకుల హాస్టల్‌లో విద్యా సంస్థలోని విద్యార్థినీ, విద్యా ర్థులకు ప్రతి నెల చెల్లించే డైట్ కాస్మొటిక్ ఛార్జీలను పెంచుతూ తీసుకున్న నిర్ణయాన్ని హర్షిస్తూ శుక్రవారం మండల కేంద్రంలోని తాడూరు తెల్కపల్లికి చెందిన మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల విద్యార్థులుప్రభుత్వం డైట్ కాస్మొటిక్ చార్జీలు పెంచ డంపై కేక్ కట్‌చేసి సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రష్మీ, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.



## ఇంటింటి సర్వేకు ప్రజలందరూ సహకరించాలి

**మాజీ జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత తిరుపతయ్య**

**గద్వాల నవంబరు 1 ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 6వ తేదీనుంచి చేపట్టబోయే ఇంటింటికి సమగ్ర సర్వేకు ప్రజలందరు సహకరించాలని జడ్పి మాజీ చైర్మన్ సరిత తిరుపతయ్య ప్రజలను కోరారు. సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ, కులాల సర్వేకు రాష్ట్ర ప్రజలంతా సహకరించాలన్నారు. దేశంలోనే తొలిసారిగా రాష్ట్రంలో రాహుల్ గాంధీ ఎన్నికలలో ఇచ్చిన మాట మేరకు జరుగుతున్న ఈ సర్వేను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందన్నారు. ఈ సర్వే రాబోయే కాలంలో అన్ని రకాల పథకాలను లబ్దిదారులకు అందించేందుకు ఒక మెగా హెల్త్ చెకప్ మాదిరిగా ఉపయోగపడుతుందన్నారు. ఈ నేపథ్యంలో ఈ సర్వేలో సమాచారం సేకరిస్తున్న వారు సమాచారం తెలుపుతున్న ప్రతి తెలంగాణ బిడ్డ ఈ సర్వేలో భాగస్వాములు కావాలని సరిత కోరారు. రాష్ట్రంలో వెనుకబడిన తరగతులు, ఎస్సీ, ఎస్టీ పౌరులతో పాటు ఇతర బలహీనవర్గాల అభ్యున్నతి కోసం వివిధ సామాజిక ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ అవకాశాలపై ప్రణాళికలు రచించి వాటినిఅమలు చేయడం కోసం పట్టిందన్నారు. ఈ సర్వే కోసం ఫిబ్రవరిలోనే శాసనసభలో సిఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏకగ్రీవ తీర్మానం చేసిందన్నారు. ఎన్నికలకు ముందు కర్ణాటకసీఎం సిద్దరామయ్య సమక్షంలో కామారెడ్డిలో ప్రకటించిన బీసీ డిక్లరేషన్ ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో ఇంటింటికి సమగ్ర సర్వే చేపట్టాలని రాష్ట్ర క్యాబినెట్ శ్రీకారం చుట్టిందన్నారు.

## షేక్ అలీషా తాతయ్య ఉర్సు కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు



**పెబ్బేరు నవంబరు 01 ప్రభాతవార్త :** పెబ్బేరు పట్టణ కేంద్రంలోని షేక్ అలీషా తాతయ్య ఉర్సు కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మైనార్టీ సోదరుల ఆహ్వానం పాల్గొన్న డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి రాష్ట్ర ప్రణాళిక సంఘం అధ్యక్షులు దర్గా వద్ద ప్రత్యేక పూజలు చేసి దేవా ఆశీస్సులు పొందడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అన్ని స్థాయిల నాయకులు మైనార్టీ సోదరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీని కలిసిన గ్రంథాలయ చైర్మన్

**గద్వాల నవంబరు 1 ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావును జిల్లా గ్రంథాలయ చైర్మన్ నీలి శ్రీనివాసులు శుక్రవారం ఎస్పీ కార్యాలయంలో ఆయన చాంబర్లో కలిశారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొట్టమొదటిసారిగా జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు ని మర్యాదపూర్వకంగా కలిసి పూలబోకే అందించారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్‌తో పాటు జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వై.శ్యామ్ సుందర్, లైబ్రేరియన్ రామాంజనేయులు, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి



మాట్లాడుతున్న తహసీల్దార్ ఎల్లప్ప

**చిన్నచింతకుంట,నవంబరు 01 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని తహసిల్దార్ ఎల్లప్ప సూచించారు. శుక్రవారం మండల పరిషత్ సమావేశ హాలులో ఎనిమిరేటర్లకు కుటుంబ సర్వేపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ నవంబర్ 6 నుంచి 19వ తేదీ వరకు సర్వే కొనసాగుతుందన్నారు. 54 అంశాలపై ఎనిమిరేటర్లకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. మండలంలోని 18 గ్రామ పంచాయతీలలో 9350 గృహాలలో సర్వే నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. 67 మంది ఎనిమినేటర్ల, ఏడుగురు సూపర్‌వైజర్లను నియమించమన్నారు. ఒక్కొక్క ఎనిమినేటర్‌కు 150 ఇళ్లను కేటాయించడం జరిగిందన్నారు. పదిమంది ఎనిమినేటర్లకు సూపర్‌వైజర్ పర్యవేక్షిస్తారన్నారు. సర్వే చేసిన కుటుంబ వివరాలను గోప్యంగా ఉంచబడతాయన్నారు. ఈ సమావేశంలో సిసి కుంట, దేవరకద్ర ఎంపిడిఓ సుధాకర్‌రెడ్డి, శ్రీనివాసరావులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన తండా పంచాయతీ సిబ్బందికి దీపావళి కానుకలు

**బిజినేపల్లి,నవంబరు 01 ప్రభాతవార్త:** గిరిజన తండాల పరిసరాల పరిశుభ్రతకు పాటుపడుతున్న పంచాయతీ వర్కర్లకు దీపావళి పండుగకు నూతన బట్టలు,స్వీట్లు, నిత్యావసర వస్తువులు, ఇతర సామాగ్రి అందజేసినట్లు మండల గిరిజన నాయకుడు ముడావత్ గోవిందునాయక్ తెలిపారు. చిన్నపేరుతండా, మీట్యతండా పంచాయతీల్లో విధులు నిర్వహిస్తున్న పంచాయతీ వర్కర్లకు ఎమ్మెల్యే డా. కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం పంచాయతీ కార్యదర్శులు చిన్నయ్య, అశోక్‌తో కలిసి అందజేసినట్లు తెలిపారు. పంచాయతీల్లో పరిశుభ్రతకు పాటుపడే వర్కర్లకు చిన్న చిన్న ప్రోత్సాహకాలను అందజేసి మనోధైర్యం కల్పించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆయన అన్నారు. ఆయన వెంట చంద్రునాయక్, గోపాల్‌నాయక్, శ్రీనునాయక్, మీటియా నాయక్ తదితరులు ఉన్నారు.

## నూతన ఓటర్ల నమోదు అవగాహన కార్యక్రమం

**మహబూబ్‌నగర్,నవంబరు 01 ప్రభాతవార్త :** ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ అటానమస్ కళాశాల మహబూబ్‌నగర్‌లో శుక్రవారం భారత ఎన్నికల సంఘం ఆదేశాల ననుసరించి కళాశాల ఎలక్టోరల్ క్లబ్ ఆధ్వర్యంలో 18 సంవత్సరములు నిండిన విద్యార్థులను నూతన ఓటర్లుగా నమోదు చేసుకోవడం గురించి కళాశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య ప్రభుత్వ నిర్మాణంలో ఓటర్ల పాత్ర చాలా ముఖ్యమని చదువుతున్న విద్యార్థులు తప్పనిసరిగా నూతన ఓటర్లుగా నమోదు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలోఎలక్టోరల్ క్లబ్ కన్వీనర్ ఎం.మద్దిలేటి, అధ్యాపకులు హిమనేల, కేవవర్ధన్‌గౌడ్, రెవెన్యూ డిపార్టుమెంట్ నుండి సునిల్, మధు పాల్గొన్నారు.

## టోర్నమెంట్ ఏర్పాట్లను పరిశీలించిన మండల అధికారులు

**అడ్డాకుల,నవంబరు 01 ప్రభాతవార్త:** మండల పరిధిలోని రాచాల గ్రామంలో కబడ్డి టోర్నమెంట్ పోటీలు 10 జిల్లాల నుండి అండర్ 17 బాలికలు, అండర్ 19 బాలు రు నవంబర్ మూడు నాలుగు ఐదు తేదీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాచాలలో జరగ నున్నాయి. కబడ్డి టోర్నమెంట్‌కు సంబంధించిన ఏర్పాట్లను శుక్రవారం నాడు మండలఎంపిడిఓ శ్రీనివాస్, మండలఎంఈఓ వి.కురుమూర్తి, జిహెచ్‌ఎం ఫయా జుద్దిన్, పరిశీలించారు. పాఠశాల ప్రాంగణంలో ఆట స్థలాన్ని క్రీడాకారులకు కావాలల్సిన సౌకర్యాలను అధికారులు పరిశీలించారు. గ్రామంలో జరుగుతున్న కబడ్డి పోటీలను గ్రామ మండల ప్రజలందరూ సహకరించి విజయవంతం చేయాలని కోరారు. అలాగే రాష్ట్రస్థాయి కాబట్టి టోర్నమెంట్ ఆర్గనైజింగ్ కమిటీలు నవంబర్ 2 శనివారం నాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాచాలలో ఉదయం 10 గం.లకు సమావేశం ఏర్పాటు చేయడమైనది. కావున ఆర్గనైజింగ్ కమిటి సమావేశానికి అందరు పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయగలరని మండల విద్యాశాఖ అధికారి కురుమూర్తి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మొగుల్‌మడ్క గ్రామాన్ని మద్దూరు మండలంలో చేర్పించండి

**నారాయణపేట టౌన్,నవంబరు 01 ప్రభాతవార్త :** దామరగిద్ద మండలంలో ఉన్నటువంటి మొగుల్‌మడ్క గ్రామ పంచాయతీని మద్దూరు మండలంలో చేర్పించాలని గ్రామస్తులు, యువకులు కోరుతున్నారు. శుక్రవారం ఓ ప్రకటనలో మాట్లాడుతూ మొగుల్‌మడ్క గ్రామాన్ని మద్దూరు మండలంలో కలపడం వల్ల అన్ని విధాలా బాగుంటుందన్నారు. మద్దూరు దగ్గర ఉండడం వల్ల అవసరాల నిమిత్తం ప్రతినిత్యం ప్రజలు మద్దూరు వెళ్తుంటారన్నారు. ఎమ్మెల్యే పర్ణికరెడ్డి స్పందించి కోరుతున్నారు.

## పేట జిల్లా ప్రణాళిక అధికారిగా యోగానంద్ బాధ్యతలు

**నారాయణపేట టౌన్,నవంబరు 01 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా ప్రణాళిక అధికారిగా శుక్రవారం యోగానంద బాధ్యతలు చేపట్టారు. జిల్లా అభివృద్ధిలో పాలు పంచుకుని విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ అన్నారు. కొత్తగా జిల్లా ప్రణాళిక అధికారిగా హైదరాబాద్ నుండి బదిలీపై వచ్చి బాధ్యతలు చేపట్టిన యోగానంద్ జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకే అందజేసి కృతజ్ఞతలు తెలిపారు.

# వీపనగండ్లలో గంగమ్మ పాము కాటు జాతర



గంగమ్మ దేవత విగ్రహం

**వీపనగండ్ల నవంబరు 01 ప్రభాతవార్త:** దీపావళి పండుగ సందర్భంగా వీపనగండ్ల మండల కేంద్రంలో గంగమ్మ పాముకాటు జాతర అత్యంత వైభవంగా జరుగుతుంది. ఈ పండుగ పురస్కరించుకొని వివిధ గ్రామాల నుండి పెద్ద ఎత్తున పాముకాటు జాతరకు తరలి రావడంతో పాటు వివిధ రకాలైన వస్తువులను అమ్ముకోవడానికి జాతరకు వినియోగదారులు పెద్ద ఎత్తున తరలి వస్తారు. ఈ జాతర విశిష్టతను ఒకసారి మనం మనన వేసుకుంటే గతంలో గంగమ్మ అనే దేవత ఈ గ్రామంలో వెలిసిన సందర్భంగా దీపావళి అమా వాస్య రోజు గంగమ్మ దేవత భక్తుడు గంగన్న ఎవ్వరు తొక్కని వాగు ల్లో ఇసుకను తీసుకువచ్చి దేవత పక్కన పోసి దానిపై గంగన్న అనే భక్తుడు నిద్రించేవాడు అని ఆ సందర్భంగా ఆయన పక్కనే కొబ్బరి గిన్నెలో పాలు పోసి పెట్టేవారు అని చెప్పుకొచ్చారు అయితే నోము కున్న మూడవ రోజు దేవత పాము అతనిని కాటు వేస్తుందని ఆ కాటు వేసిన వెంబడే ఆ వ్యక్తి స్పృహ కోల్పోవడం జరుగుతుందని వారితో సుద్దుల గంగమ్మ కథ చెప్పేవారు గంగమ్మ దేవతను వేడుకో వడంతో ఆ కోల్పోయినటువంటి వ్యక్తి పూనకంతో పెద్ద ఎత్తున కేకలు వేసేవాడు అని అప్పుడే ఆవ్యక్తికి పాము కాటు వేసిందని దీని నే గంగమ్మ పాము కాటు జాతరగా ప్రసిద్ధి చెందిన రోజే పూనకం పూని కేక వేసి పెద్ద ఎత్తున కేకలు వేసేవారిని గతంలో ఉన్న పెద్ద మనుషులు చెపుతుంటారు. అయితే ప్రస్తుతం పూజలు గంగమ్మ దేవతకు నిర్వహిస్తూ జాతర పెద్ద ఎత్తున ఈ ప్రాంతంలో జరుగుతుంది గంగమ్మ దేవతను మొక్కులు తీర్చుకునేందుకు కోసం భక్తులు పెద్ద ఎత్తున ఇక్కడికి తరలి వస్తుంటారు అయితే ఈ పాము కాటు జాతర అమావాస్య అయిన శుక్రవారం నాడు నోములు నోముకొని ఆదివారం మూడవరోజు పాముకాటు జాతర పెద్ద ఎత్తున జరుగుతుంది ఈ ప్రాంతంలో ఈ జాతర అతిపెద్దదని చెప్పవచ్చే ఈ జాతర సందర్భంగా గ్రామాలలో ఉమ్మడి జిల్లా వ్యాప్తం నుండి క్రీడాకారులు క్రికెట్ కబడ్డీ తదితర పోటీలు నిర్వహించడంతో వారంతా తరలివచ్చి క్రీడా పోటీల్లో పాల్గొని పోతుంటారు. ఈ పాముకాటు జాతర సందర్భంగా కోడిపుంజుల పందాలు పెద్ద ఎత్తున ఈ ప్రాంతంలో జరిగేవి అయితే గత నాలుగైదు సంవత్సరాల నుండి కోడిపుంజుల పందాలను ప్రభుత్వం నిషేధించడం వల్ల చట్టాలను దృష్టిలో పెట్టుకొని వాటిని నిర్వాహకులు నిర్వహించడం లేదు దీనితో ఈ పండుగకు కొంత కలతప్పినట్లు అయిందని ఇక్కడికి వచ్చే భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**నిలిచిపోయిన కోడిపందాల ఆట...**

ఇదిలా ఉంటే వీపనగండ్ల మండల కేంద్రంలో గంగమ్మ పాముకాటు జాతర సందర్భంగా కొంతమంది కోడి పందాల నిర్వాహకులు కోడిపందాలు ఆడటం కోసం ఏర్పాట్లు చేయగా దానికి పోలీసులు అనుమతి ఇవ్వకపోవడంతో వాటిని బంధు చేసుకున్నారు.అయితే గత నాలుగైదు సంవత్సరాల నుండి కోడిపందాల ఆటలు బందు చేయడం జరిగింది. ఈ సారి ఓ ప్రజా ప్రతినిధి అండతో కోడిపందాలను నిర్వహించాలని అనుకున్న దానికి అయన సస్యమిర అనడంతో పాటు పోలీసుల అనుమతి కూడా లభించకపోవడంతో దాన్ని బంధు చేసుకున్నట్లు సమాచారం అయితే ఈ విషయం ఎలక్ట్రానిక్ మీడియా ప్రింట్ మీడియాకు హైదరాబాద్ స్థాయిలో వీపనగండ్ల లో కోడి పందాలు నిర్వహిస్తున్నట్లు సమాచారం అందడంతో వాళ్లు స్థానికంగా ఉన్న పాత్రికేయులను కోడిపందాలు ఎక్కడైతే జరుగుతున్నాయో వాటి యొక్క సమాచారం ఇవ్వాలని సన్నతం చేయడం శుక్రవారం జరిగింది. దీనితో పోలీస్ శాఖ, ఇంటలిజెన్స్ వ్యవస్థ అలర్ట్ అయ్యి దీనికి పూర్తిస్థాయిలో ఎలాంటి కోడిపందాలు నిర్వాహించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కొందరి నిర్వాహకులను పిలిపించి పోలీస్ శాఖ వారు చెప్పినట్లు సమాచారం దానితో నిర్వాహకులు బందు చేసుకున్నట్లు తెలిసింది.

# నవంబరు 6 నుండి సమగ్ర సర్వే

- ఎన్యూమరేటర్ బ్లాక్‌ల గుర్తింపు
- పరిశీలించిన కలెక్టర్ ఆదర్శ్ సురభి



ఎన్యూమరేటర్ బ్లాక్ సర్వేలను పరిశీలిస్తున్న కలెక్టర్

**కొత్తకోట నవంబరు 01 ప్రభాతవార్త :** ఈ నెల 6 నుండి కుటుంబ సమగ్ర సర్వే ఉంటుందని సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కోసం ఎన్యూమరేటర్ బ్లాక్‌ల గుర్తింపు ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం కొత్తకోట మండల పరిధిలోని వడ్డేవాట గ్రామం, కొత్తకోట మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డ్ లో పర్యటించి ఎన్యూమరేటర్ బ్లాక్‌ల గుర్తింపు ప్రక్రియను పరిశీలన చేశారు. వడ్డేవాట గ్రామంలో ఎన్యూమరేటర్ బ్లాక్స్ గుర్తించిన విధానాన్ని గ్రామ కార్యదర్శిని అడిగి తెలుసుకున్నారు. హౌస్ లిస్టింగ్ ఫారం ఏ విధంగా నింపుతున్నారని పరిశీలన చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నవంబర్ 6 నుంచి చేపట్టబేయే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కోసం ఎన్యూమరేటర్లు సహా క్షేత్ర స్థాయి సిబ్బంది పూర్తి స్థాయిలో సన్నద్ధం కావాలన్నారు. ఎన్యూమరేటర్ బ్లాక్‌ల గుర్తింపు ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు.

**ఆచల గురు ఆశ్రమంలో కామన్ హాల్ పరిశీలిన...**

కొత్తకోట శివారులో ఆచల గురు యోగ ఆశ్రమంలో పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో నిర్మించిన కామన్ హాల్ ను కలెక్టర్ పరిశీలించారు. జడ్పీ డిప్యూటీ సీఈఓ రామ మహేశ్వర్, కొత్తకోట ఎమ్మార్వో వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ చెన్నమ్మ, మున్సిపల్ కమిషనర్, క్షేత్ర స్థాయి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగబద్ధ రిజర్వేషన్‌లో అన్యాయం



మాట్లాడుతున్న మత్స్యకార సహకార సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తుమ్మల అల్లోజీ

**బిజినేపల్లి,నవంబరు 01 ప్రభాతవార్త:** రాజ్యాంగ బద్ధంగా వెనుకబడిన తరగతుల ఏబిసిడి వర్గీకరణ జరిగిన నాటినుండి మత్స్యకారులు 50 ఏళ్ళుగా విద్య,ఉద్యోగ రాజకీయాల్లో ఆర్థికంగా మత్స్యకారులకు అన్యాయం జరుగుతూనే ఉందని మత్స్యకార సహకార సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తుమ్మల అల్లోజీ అన్నారు. మండల కేంద్రంలోని మత్స్యకార సహకార సంఘం భవనంలో శుక్రవారం మత్స్యకారులను ఉద్దేశించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సామాజిక ఆర్థిక సర్వే చేపడుతుందని అన్నారు. సర్వే నమూనాలో మత్స్యకారుల వివరాల నమోదుకు ప్రత్యేక కాలమ్ ఏర్పాటు చేసి వివరాలు సేకరించాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేవ్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ముదిరాజ్‌లను బిసిడి నుంచి బిసిఎకు మార్చినట్లే మార్చి అన్యాయం చేశారని విమర్శించారు. మార్పు పేరుతో మరింత నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అత్యధిక జనాభా ఉండి సామాజికంగా, ఆర్థికంగా ఎంతో వెనుకబడి ఉన్న ముదిరాజ్‌లను బిసిఎలో చేర్చి రాబోయే తరాలకు న్యాయం చేయాలని ప్రభు త్వాన్ని కోరారు. 10శాతం ఈబీసీ రిజర్వేషన్ అమలుతో బిసి రిజర్వేషన్‌లో ఉన్న ముదిరాజ్‌లకు విద్య, ఉద్యోగ అవకాశాలు మరింత దూరం కాగా ఓసి క్యాటగిరిలో ఉండి పేదలుగా నమోదు చేసుకుని అవకాశాలను అందిపుచ్చుకుంటున్నారని ఆవేదనవ్యక్తం చేశారు. మత్స్యకారులను వెంటనే బీసీఏలో చేర్చి న్యా యం చేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేపట్టేందుకు సిద్ధం కావాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా మత్స్యకార సహ కార సంఘం అధ్యక్షుడు బాలస్వామి,కంపిండ్ల పర్వతాలు,కురుమయ్య, రుక్నమ్మ, చంద్రయ్య, ఆంజనేయులు, కంపిండ్ల శ్రీశైలం, చిరంజీవి, నరసింహ, వెంకటేష్, బంగారయ్య, ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

## తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు కెవిఎన్‌రెడ్డికి సన్మానం



కెవిఎన్ రెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

**వంగూరు,నవంబరు 01 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులుగా నియమితులైన నాగర్‌కర్నూల్ వంగూరు మండలవాసి తెలంగాణ ఉద్యమనేత కెవిఎన్ రెడ్డిని నాగర్‌కర్నూల్ జిల్లా వ్యవసాయ విస్తరణ అధికారులు కొండారెడ్డి పల్లి గ్రామంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. తెలంగాణ ఉద్యమ నేత,పాలమూరు జిల్లా జల సాధన సమితి నాయకులు, వ్యవసాయాన్ని ప్రాణపదంగా భావించే రైతుబిడ్డ వంగూరు మండల జడ్పీటిసి సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులైన కెవిఎన్ రెడ్డిని రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడిగా నియమించడం సంతోషదాయకమని ఏఈఓలు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఈఓల సస్పెన్షన్ విషయం డిసిఎస్ సహాయకులను నియమించడం ఏఈఓల ఇతర సమస్యల గురించి వారికి విన్నవించడం జరిగింది. కెవిఎన్ రెడ్డి వ్యవసాయ కమిషన్ సభ్యులు సానుకూలంగా స్పందించి ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు.ఏఈఓ సంఘం నాయకులు ప్రేమ్‌కుమార్, కె. జైపాల్, వంశీ, పవన్, సీతారాం, హరిణి, అంజుత్, అరుణ, కిశోర్, కవిత, వినోద్, చందన, గీత తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించాలి



ఖోఖో టీమ్‌తో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటాజి

**కోయిల్‌కొండ,నవంబరు 01 ప్రభాతవార్త:** క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించాలని మండల విద్యాధికారి, కోయిల్‌కొండ జడ్పీహెచ్‌ఎస్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటాజి సూచించారు. శుక్రారం మండల కేంద్రమైన కోయిల్‌కొండలోని జడ్పీహెచ్‌ఎస్ ఉన్నత పాఠశాలలో ఉమ్మడి జిల్లాస్థాయి అండర్ 14 బాలబాలికలకు ఖోఖో పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వై.విద్యాసాగర్‌గౌడ్, మాజీ సర్పంచ్ బి. కృష్ణ, జి.రవిందర్, మాజీ ఎంపిటిసి బండి యాదవ్‌కుమార్ హాజరై క్రీడలలో పాల్గొనే విద్యార్థులను పరిచయం చేసుకుంటూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, క్రీడలలో ఓటమి చెందిన గెలుపుకు నాందిగా భావించాలని విద్యార్థులకు సూచిస్తూ క్రీడారంగంలో ముందుకు వెళ్లాలన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు చాలా ముఖ్యమన్నారు. జిల్లా స్థాయిలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులు రాష్ట్రస్థాయికి వెళ్లే విధంగా విద్యార్థులను వ్యాయామ ఉపాధ్యాయులు తీర్చిదిద్దాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. క్రీడలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు, టోర్నమెంట్ ఆర్గనైజర్ మొగులాల్, పీఈటీల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దూమర్ల నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

## కురుమూర్తి స్వామి వారి ఆభరణాల తరలింపుకు పటిష్ట భద్రత



పోలీస్ సిబ్బందికి సూచనలు ఇస్తున్న జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

**ఆత్మకూరు నవంబరు 01 ప్రభాతవార్త :** తెలంగాణ ప్రజల ఆరాధ్య దైవమైన కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆత్మకూరులోని ఎస్బిఐ కార్యాలయం నుండి తరలించనున్న కురుమూర్తి స్వామి వారి ఆభరణాల తరలింపుకు పటిష్ట భద్రత చర్యలు చేపట్టినట్లుగా వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ వెల్లడించారు. శుక్రవారం సాయంత్రం ఆత్మ కూరులోని పోలీస్ స్టేషన్‌కు ఆకస్మికంగా తనిఖీ నిర్వహించిన అనంతరం ఈ నెల 6న ఆత్మకూరులోని ఎస్బిఐ కార్యాల యం నుండి తరలించిన కురుమూర్తి స్వామి ఆభరణాల కోసం భద్రత కల్పించేందుకు ప్రత్యేక బలగాలను ఏర్పాట్లు చేసినట్లుగా విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో పలు ఫైళ్లను తనిఖీ నిర్వహించి ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. స్వామి వారి ఆభరణాల తరలింపు కోసం ముందస్తుగానే పట్టణంలోని ప్రధాన వీధులలో 144 సెక్షన్ తో పాటుగా ప్రతిష్ట భద్రత చేపట్టేందుకు ఎప్పటికప్పుడు సమీక్షింకోవాలని ఆత్మకూర్ సిఐ శివకుమార్ ఎస్సై నరేందర్ లను ఎస్పీ ఆదేశించారు ఈ కార్యక్రమంలో అమరచింత మదనాపూర్ మండలాల ఎస్సైలు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించండి

(మొదటి పేజీ తరువాయి)

కలెక్టర్ విజయేంద్ర బోయి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాథమిక సర్వే ముగిసినందున ఈ నెల 6నుంచి సమగ్ర కుటుంబ సర్వేను పకడ్బంధీగా జరపాలని ఆదేశించారు.సర్వేలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా అన్ని వివరాలు సేకరించి రికార్డులో రాయాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మండల స్పెషలాఫీసర్ వేణుగోపాల్,మున్సిపల్ మేనేజర్ శంకర్‌నాయక్,వార్డు ఆఫీసర్ కుర్మయ్య ఇతర అధికారులు,సిబ్బంధి పాల్గొన్నారు.

## భావితరాలకు మార్గదర్శకులు సీనియర్ వయోవృద్ధులు

(మొదటి పేజీ తరువాయి)

మిఠాయిలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎస్పీ బాలు, రాష్ట్ర అధ్యక్షులు మహిపాల్‌రెడ్డి, బాల కేంద్ర నిర్వాహకులు సంగ నర్సింహులు, వసంత్‌కుమార్, దూస నర్సింహులు పాల్గొన్నారు.

## గృహజ్యోతి పథకం సద్వినియోగం చేసుకోవాలి

**లింగాల,నవంబరు 01 ప్రభాతవార్త :** మండలంలోని అర్హులైన ప్రతి లబ్దిదారులు గృహజ్యోతి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యుత్ ఏఈ అప్పలనాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఈ సందర్భంగా నేటి నుండి ప్రతి గ్రామ పంచాయతీలో విద్యుత్ అధికారులు తిరిగి గృహజ్యోతి పథకం అందని వారి వివరాలు సేకరిస్తున్నట్లు తెలిపారు. గృహజ్యోతి పథకం అందని వారి నుంచి ఆధార్‌కార్డు,రేషన్‌కార్డు, కరెంటు బిల్లు సేకరించి గృహజ్యోతి పథకం కింద జీరో బిల్లు వర్తించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు ఏఈ తెలిపారు. ప్రజలందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## విద్యుత్ షాక్‌తో అన్నదాత మృతి



మృతి చెందిన రాత్లావత్ మాల్యానాయక్ (ఫైల్)

**బిజినేపల్లి,నవంబరు 01 ప్రభాతవార్త:** విద్యుత్ అధికారుల నిర్లక్ష్యానికి ఓ నిండు ప్రాణం బలయింది. ట్రాన్స్‌ఫార్మర్ జంపర్ పోయిన ఎవరు పట్టించుకోపోవడంతో విద్యుత్ సరఫరాను నిలిపివేసి మర మ్మతు చేస్తుండగా విద్యుత్ షాక్‌కు గురై రాత్లావత్ మాల్యా నాయక్ (34) అక్కడికక్కడే మృతి చెందాడు. వసురాంతండా పంచాయతీ పరిధిలోని అలుగు తండాకు చెందిన మృతుడు మాల్యా నాయక్‌తో పాటు అదే తండాకు చెందిన ఇద్దరు రైతులు, గంగారం గ్రామానికి చెందిన మరో ఇద్దరు రైతులతో కలిసి ఐదుగురు ట్రాన్స్‌ఫార్మర్ విద్యుత్ సరఫరానిలిపివేసి మరమ్మతు చేసేందుకు మృతుడుమాల్యానాయక్ దిమ్మెపైకి ఎక్కాడు. ట్రాన్స్‌ఫార్మర్ బంద్‌చేసే క్రమంలో ఒకవిద్యుత్ లైన్ ఫేజ్ వైర్ పటుకుపోయి ఉండటాన్ని గమనించని మాల్యానాయక్ జంపర్ వేసేందుకు యత్నించగా విద్యుత్ షాక్‌కుగురై పెద్ద మంటలు వచ్చి కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు. పక్కనే ఉన్న మిగతా నలుగురు రైతులు అప్రమత్తమైభయంతో పరుగులు తీసి ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారు.ఐదు ఎకరాలలో సాగు చేసిన వేరుశనగపంట ఎండిపోతుందని ఆందోళనతో ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతు చేస్తూ మాల్యానాయక్ కరెంట్ షాక్ మృతి చెందడంతో తండాలో విషాద ఛాయలుఅలు ముకున్నాయి.మృతుడికి భార్యశాంతి, ఇద్దరు కూతుళ్ళు,ఒక కొడుకు ఉన్నారు.ఈ ఘటనపై భార్యశాంతి ఫిర్యాదు మేంకుకేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌కె శ్రీనివాస్ తెలిపారు.

## తహసీల్దార్‌పై విసిరిన వాటర్‌బాటిల్

### పోలీసులకు తహసీల్దార్ ఫిర్యాదు

**ఇటిక్యాల,నవంబరు 01 ప్రభాతవార్త :** మండల తహసిల్దార్‌గా పని చేస్తున్న నరెందర్‌పై శుక్రవారం మధ్యాహ్నం కార్యాలయంలో మునగాల గ్రామానికి చెందిన కొంతమంది నాయకులు గొడవకు దిగి తహసిల్దార్‌పైకి వాటర్ బాటిల్ విసిరిన ఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే మునగాల గ్రామ పంచాయతీలో ఇద్దరు వ్యక్తులు మల్టీపర్పస్ వర్కర్‌గా పని చేస్తున్నారని వారు గ్రామంలో సక్రమంగా పని చేయడం లేదని నీటి ట్యాంకులు శుభ్రపరచడం లేదని అదేవిధంగా బ్లీచింగ్ పౌడర్ వేయడం లేదని వారిద్దరిని విధుల నుండితొలగించాలని గ్రామానికి చెందిన కొంతమంది సంబంధిత పంచాయతీ అధికారులకు ఇటీవల ఫిర్యాదు చేశారు. గ్రామసభ పెట్టి వారిపై తదుపరి చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి మెమో జారీ చేశారు. అయితే గ్రామసభ శనివారం జరగనున్నట్లు ఈనేపథ్యంలో శుక్రవారం మునగాల గ్రామానికి చెందిన ఫిర్యాదు చేసిన వారు శుక్రవారం మధ్యాహ్నం తహసిల్దార్ కార్యాలయానికి చేరుకున్నారు. తహసిల్దార్ నరెందర్ మునగాల గ్రామానికి స్పెషల్ అధికారిగా ఉంటుండగా మల్టీపర్పస్ వర్కర్‌ల విషయమై చర్చించేందుకు వచ్చి గొడవ పెద్దదిగా కావడం అక్కడే టేబుల్‌పై ఉన్న వాటర్ బాటిల్‌ను తహసిల్దార్‌పై విసిరినట్లు గొడవ జరుగుతున్న సమయంలో తహసిల్దార్ పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే ఇద్దరు పోలీసులు అక్కడికి చేరుకుని గొడవ పడుతున్న వారిని అక్కడ నుంచి పంపించివేశారు. అనంతరం ఎస్సై వెంకటేష్ కార్యాలయానికి చేరుకుని గొడవ జరిగిన ఘటనను తెలుసుకోగా జరిగిన విషయాన్ని తహసిల్దార్ నరెందర్ ఎస్సై వెంకటేష్‌కు ఫిర్యాదు చేశారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కేసు నమోదు చేయాలని రాత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఇదే విషయాన్ని ఎస్సై వెంకటేష్‌ను వివరణ కోరగా తహసిల్దార్ ఫిర్యాదు మేరకు విచారణ చేస్తామని ఎస్సై వెంకటేష్ తెలిపారు.